RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS

We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 28 మార్చ్ 2026 శనివారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:251

## అయోధ్య రామయ్యను తాకిన సూర్యకిరణాలు..



యూపీలోని అయోధ్య రామ మందిరంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. సరిగ్గా మ. 12 గంటలకు రామ్ లల్లా నుదుటిపై సూర్య కిరణాలు పడ్డాయి. ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించేందుకు లక్షలాది మంది భక్తులు రామాలయానికి పోటెత్తారు. దీన్ని కళ్లారా వీక్షించిన వారంతా భక్తపారవశ్యంతో.. జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. సూర్యతిలకానికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

# అంగరంగ వైభవంగా

## శ్రీసీతారాములకళ్యాణ మహోత్సవం

సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా పాల్గొని పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పణ

భక్తుల తాకిడితో కిక్కిరిసిన భద్రాద్రి క్షేత్రం

రూ. 351 కోట్లతో ఆలయ విస్తరణ తొలిదశ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం

శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహణ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజాబలం ప్రతినిధి:భద్రాచలం, మార్చి 27 భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ







సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు స్వామి, అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.మిథిలా స్టేడియంలో శ్రీ రామచంద్రస్వామి, సీతమ్మ వారికి పూజా కార్యక్రమం, అలంకరణ, తదితర కార్యక్రమాలు నిర్వహించి పెళ్లి కొనసాగించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా అన్ని కార్యక్రమాలను నిర్వహించారు.భద్రాచలం ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరించబడగా, భక్తుల రాక పోకలతో క్షేత్రం కిక్కిరిసిపోయింది. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దర్శనం కోసం భారీగా తరలివచ్చి దర్శనం పొందారు.భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. త్రాగునీరు, అన్న ప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకున్నారు.అంతకుముందు ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించు కున్నారు. అనంతరం ఆలయం వద్ద 351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, న్యాయమూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్ కమిషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, లక్షలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఎక్సైజ్ డ్యూటీ తగ్గించాం: కేంద్ర మంత్రి నిర్మల



ధరల పెరుగుదల నుంచి వినియోగదారులకు ఉపశమనం కలిగించేందుకు పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ తగ్గించామని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. అలాగే డీజిల్ ఎగుమతులపై లీటర్‌కు 21.5, జెట్ ఫ్యూయల్ ఎగుమతులపై లీటర్‌కు 29.5 చొప్పున సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. దీని వల్ల చమురు కంపెనీలు తమ ఉత్పత్తిని అంతర్జాతీయ మార్కెట్‌కు అమ్ముకోకుండా దేశీయ అవసరాలకు ప్రాధాన్యం ఇస్తాయని ఆమె పేర్కొన్నారు.

## భారతీయ సంస్కృతిలో రామాయణం విశిష్టమైంది: గవర్నర్




హైదరాబాద్ తెలంగాణ భారతీయ సంస్కృతిలో రామాయణం విశిష్టమైనదని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. హైదరాబాద్ సీతారాంబాగ్‌లోని ఆలయంలో నిర్వహించిన శ్రీరాముడి కల్యాణోత్సవానికి గవర్నర్ సతీసమేతంగా పాల్గొని పూజలు చేశారు. రాముడు ఆదర్శ పుత్రుడు, ఆదర్శ భర్త..ఆదర్శ పురుషుడు అని అన్నారు. అనంతరం శ్రీరామ శోభాయాత్రను ప్రారంభించారు.

## సీఎంలతో సమావేశమైన మోదీ.. ఇంధన సంక్షోభం, రాష్ట్రాల సన్నద్ధతపై సమీక్ష

పశ్చిమాసియాలో ఘర్షణలు, హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల కారణంగా అంతర్జాతీయ సంక్షోభం తలెత్తడంతో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు.

సీఎంలతో సమావేశమైన మోదీ.. ఇంధన సంక్షోభం, రాష్ట్రాల సన్నద్ధతపై సమీక్ష




న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో ఘర్షణలు, హోర్ముజ్ జలసంధి మూసివేత భయాల కారణంగా అంతర్జాతీయ సంక్షోభం తలెత్తడంతో రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఇంధన సంక్షోభంపై చర్చించారు. పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ, ఎరువుల సరఫరాకు ఎదురవుతున్న సమస్యలు, రాష్ట్రాల సన్నద్ధతను సమీక్షించారు. అసెంబ్లీ ఎన్నికలు ప్రకటించిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు మినహా తక్కిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ వర్చువల్ సమావేశంలో పాల్గొన్నారు.

దేశ ఇంధన అవసరాలను తీర్చేందుకు, ఇంధన సరఫరా స్థిరంగా ఉండేందుకు కేంద్రం పలు చర్యలు తీసుకుంటోంది. అయితే క్షేత్రస్థాయిలో అమలు కోసం రాష్ట్రాల సహకారాన్ని ఇప్పటికే కోరింది. పశ్చిమాసియాలో పరిస్థితుల ప్రభావం అంతర్జాతీయంగా అన్ని దేశాలపై పడిందని, భారత్‌పైనా ప్రభావం ఉందని ప్రధాని మోదీ పార్లమెంటు ఉభయసభల్లోనూ ప్రకటించారు. కోవిడ్ మహమ్మారిని సమష్టిగా ఎదుర్కొన్నట్టే తాజా పరిస్థితులను కేంద్రం, రాష్ట్రాలు కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. నిత్యావసర వస్తువుల సరఫరాకు ఎలాంటి అవాంతరం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రాష్ట్రాలను కోరారు. టీమిండియా స్పిరిట్‌తో పనిచేసి దేశానికి మారదర్శకంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రులతో మోదీ తాజాగా వర్చువల్ సమావేశంలో పాల్గొనడం ప్రాధాన్యం సంతరించుకుంది.

హాజరైన సీఎంలు

ప్రధానమంత్రి నిర్వహించిన వర్చువల్ మీట్‌లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు, ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణు దేవ్ సాయి, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, జేకే సీఎం ఒమర్ అబ్దుల్లా, పంజాబ్ సీఎం భగవంత్ మాన్, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి, గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా పెట్రో ఉత్పత్తుల సరఫరా...

రాష్ట్ర, జిల్లాల్లోనూ కమిటీల ఏర్పాటు.. నోడల్ ఆఫీసర్ల నియామకం

పీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి


హైదరాబాద్: పెట్రోలో, డీజిల్, గ్యాస్ సరఫరాకు సంబంధించి సమీక్షకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఒక కమిటీని నియమించి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల పరిస్థితుల నేపథ్యంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శుక్రవారం సాయంత్రం నిర్వహించిన వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పలు అంశాలను ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి సీఎస్ ఆధ్వర్యంలోని కమిటీ పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తోందని ప్రధానమంత్రి మోదీ దృష్టికి తీసుకెళ్లారు. 33 జిల్లాల్లోనూ గ్యాస్ సరఫరా, పెట్రోల్, డీజిల్ విక్రయాలు.. బ్లాక్ మార్కెట్ నిరోధానికి కమిటీలు ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించినట్లు సీఎం తెలిపారు. ప్రాధాన్య క్రమంలో ఆసుపత్రులు, పాఠశాలలు, అనాథాశ్రమాలు, వృద్ధాశ్రమాలకు కమర్షియల్ గ్యాస్ సిలిండర్లను పంపుతున్నట్లు సీఎం వెల్లడించారు. ప్రతి బంక్‌లో స్టాక్ ఎంత ఉంది.. ఎంత వినియోగిస్తున్నారనే దానిపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని సీఎం తెలిపారు. తెలంగాణలో సాధారణ రోజుల్లో రోజుకు 36,189 కిలో లీటర్ల పెట్రోల్, డీజిల్ వినియోగం జరుగుతుందని, ప్రస్తుతం 1,88,210 కిలోలీటర్ల నిల్వలు ఉన్నట్లు సీఎం వివరించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరతపై సోషల్ మీడియాలో అపోహలు, భయాందోళనలు కలిగేలా పోస్టులు పెడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సీఎం తెలిపారు. తెలంగాణలో శిలాజ ఇంధనాలపై (బొగ్గు, చమురు, గ్యాస్) ఆధారపడడం తగ్గించి ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని.. పునరుత్పాక విద్యుత్ ఉత్పత్తి పెంచుతున్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలో ఈవీలపై వంద శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయించామన్నారు. ఈవీల తయారీ, బ్యాటరీ ఎకోసిస్టమ్ ను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పీఎం మోదీ దృష్టికి తీసుకెళ్లారు. హైదరాబాద్ నగరంలో 1.20 లక్షకుపైగా ఉన్న పెట్రోల్, డీజిల్ ఆటోలను రిట్రోఫిట్టింగ్ ద్వారా ఈవీలుగా మార్చే ప్రక్రియ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీలో ఇక ముందు అన్ని ఈవీ బస్సులనే వినియోగించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి.శేషాద్రి పాల్గొన్నారు.



## ఏప్రిల్ 25న వస్తున్నాము కవిత ప్రకటన


వార్తా 3 లో

## లాక్ డౌన్ లేదు



న్యూఢిల్లీ లాక్డౌన్ ఊహాగానాల నేపథ్యంలో కేంద్ర మంత్రి హర్దీప్సింగ్ పురీ స్పష్టత నిచ్చారు. లాక్డౌన్పై వినిపిస్తోన్న వదంతులు పూర్తిగా అవాస్తవమని.. లాక్డౌన్ ప్రతిపాదనేదీ కేంద్ర ప్రభుత్వం వద్ద లేదని వివరణ ఇచ్చారు. క్లిష్ట సమయంలో మనమంతా ఐక్యంగా ఉండాలి.. వదంతులు సమాజానికి హాని చేస్తాయి. దేశ ఇంధన సరఫరాకు అంతరాయం కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. సవాళ్లను ఎదుర్కొనేందుకు కేంద్రం సిద్దంగా ఉన్నదని అన్నారు.

## బండి సంజయ్ పాటల వీడియోలు విడుదల.



వార్తా 2 లో

ప్రజాబలం

28 మార్చ్ 2026 శనివారం

# మహిళా లీడర్లు కావలెను

తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక భారీ మార్పు రాబోతోంది. నియోజకవర్గాల పునర్విభజనతో పెరగనున్న సీట్లు , మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రానుండటంతో, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాజకీయ యవనికపై మహిళా నేతల హవా మొదలుకానుంది. ఇప్పటి వరకు పురుషాధిక్య రాజకీయాల్లో అవకాశాల కోసం ఎదురుచూసిన ఎంతో మంది చైతన్యవంతులైన మహిళలకు ఇది నిజంగానే గోల్డెన్ టైమ్ అని చెప్పవచ్చు. ప్రతి ముగ్గురు ఎమ్మెల్యేలలో ఒకరు కచ్చితంగా మహిళా నేతే ఉండబోతుండటంతో, ఇరు రాష్ట్రాల్లోని ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే మహిళా కేడర్‌ను సిద్ధం చేసే పనిలో పడ్డాయి.2029 అసెంబ్లీ ఎన్నికలు.. నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే జరగడం ఖాయంగా కనిపిస్తోంది. దీంతోపాటు 33 శాతం మహిళా రిజర్వేషన్లు కూడా అమలు కానున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఏ ఇద్దరు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిసినా పెరగబోయే స్థానాలు, మహిళా రిజర్వేషన్? కింద దక్కబోయే సీట్లపైనే చర్చించుకుంటున్నారు.నియోజకవర్గాల పునర్విభజనతో రాష్ట్రంలో ఇప్పుడున్న 119 అసెంబ్లీ సీట్లు 179కి పెరగనున్నాయి. 33 శాతం విమెన్ ?రిజర్వేషన్ అమలైతే తెలంగాణలో వారికి ఏకంగా 59 సీట్లు దక్కనున్నాయి. మహిళలకు ఇంత పెద్ద సంఖ్యలో అసెంబ్లీ సీట్లు రిజర్వుకానుండడంతో పలువురు ప్రజాప్రతినిధులు, నేతలు తమ కుటుంబాల్లోని మహిళలకు రెండో సీటుపై ఇప్పటి నుంచే కన్నేస్తున్నారు. ఆ దిశగా భార్య, కూతు రు, కోడలుతో రాజకీయ పరిచయ కార్యక్రమం చేయిస్తున్నారు. పండుగలు, పబ్బాలు, ఇతర శుభ కార్యాలను పురస్కరించుకొని ఆయా నియోజకవర్గాల్లో ప్రజలకు శుభాకాంక్షలు చెపుతూ ఫ్లెక్సీలు, హోర్డింగ్?లు, కటౌట్లు ఏర్పాటు చేస్తున్నారు. దీంతో వీటిపై జనాల్లో ఆసక్తికర చర్చ సాగుతోంది. ప్రస్తుత అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ సీట్లు 50 శాతం పెరిగితే అందులో సుమారు 80 స్థానాలు మహిళలకే కేటాయించాల్సి ఉంటుంది. అలాగే తెలంగాణలో 60 స్థానాలు మహిళలకు రిజర్వ్ అవుతాయి. అంటే రెండు రాష్ట్రాల్లో కలిపి సుమారు 140 మందికి పైగా మహిళా ఎమ్మెల్యేలు చట్టసభల్లో అడుగుపెట్టబోతున్నారు. గతంలో కేవలం 10 నుంచి 15 శాతం లోపే ఉన్న మహిళా ప్రాతినిధ్యం, ఇప్పుడు ఏకంగా 33 శాతానికి పెరగడం రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేయనుంది.గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ, చాలా చోట్ల భర్తలు లేదా కుటుంబ సభ్యులు ప్రాక్సీ లుగా పాలన సాగించేవారు. కానీ, అసెంబ్లీ స్థాయికి వచ్చేసరికి పరిస్థితి భిన్నంగా ఉండబోతోంది. ప్రస్తుతం సోషల్ మీడియా వాడకం, పెరిగిన విద్యావంతుల సంఖ్య, మహిళల్లో వచ్చిన రాజకీయ చైతన్యంతో సొంతంగా ఎదిగే నేతలకే ప్రాధాన్యత పెరగనుంది. పార్టీలు కూడా కేవలం డమ్మీ అభ్యర్థులను కాకుండా, ప్రజల్లో పట్టున్న, సొంతంగా గెలవగల సామర్థ్యం ఉన్న మహిళా నేతలకే టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది.ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన పార్టీలైన టీడపీ, వైఎస్సార్‌సీపీ, జనసేన, బీఆర్ఎస్, కాంగ్రెస్ , బీజేపీలలో ద్వితీయ శ్రేణి మహిళా నాయకత్వం బలంగా ఉంది. నియోజకవర్గాల్లో పార్టీ కార్యకలాపాలు నిర్వహించడం, ప్రజా సమస్యలపై గళం విప్పడం వంటి పనుల్లో మహిళలు చురుగ్గా పాల్గొంటున్నారు. రాబోయే ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖచ్చితం కావడంతో, ఇప్పటి వరకు తెర వెనుక ఉండి పనిచేసిన మహిళా నేతలు ఇప్పుడు నేరుగా ప్రజల ముందుకు వచ్చి తమ నాయకత్వ లక్షణాలను నిరూపించుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఇది రాజకీయాల్లో ఒక రకమైన వడపోత కు దారితీసి, అసలైన సమర్థులైన మహిళా నేతలను బయటకు తీస్తుంది.మహిళా రిజర్వేషన్ల వల్ల కేవలం లింగపరమైన ప్రాతినిధ్యమే కాకుండా, సామాజిక సమీకరణాలు కూడా మారుతాయి. రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో మహిళా నేతల ఎంపిక కోసం పార్టీలు కొత్త వ్యూహాలను రచించాల్సి ఉంటుంది. మహిళా ఓటర్లు అత్యధికంగా ఉన్న తెలుగు రాష్ట్రాల్లో, ఒక మహిళా నేత ఎన్నికల బరిలో ఉంటే మహిళా ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా, విద్య, ఆరోగ్యం, తాగునీరు వంటి మౌలిక సమస్యలపై చర్చ ఎక్కువగా జరుగుతుంది. ఇది రాజకీయాల్లో క్వాలిటీ ని పెంచుతుందనడంలో సందేహం లేదు. తెలుగు రాష్ట్రాల్లో మహిళా నేతలకు రాబోయే ఐదేళ్లు అత్యంత కీలకం. అవకాశాల కోసం ఎదురుచూసే దశ నుంచి, అవకాశాలను శాసించే దశకు వారు చేరుకోబోతున్నారు. పార్టీలు కూడా తమ గెలుపు గుర్రాలను వెతుక్కునే క్రమంలో మహిళా అనుబంధ విభాగాలను బలోపేతం చేస్తున్నాయి. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో మానవత్వం, పారదర్శకత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పు కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, సమాజంలోని అన్ని రంగాల్లో మహిళల సాధికారతకు బాటలు వేయనుంది.

# రామనవమి శోభా యాత్ర ఏర్పాట్లను పరిశీలించిన సీపీ




హైదరాబాద్ శ్రీరామనవమి శోభాయాత్రను పురస్కరించుకుని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, శుక్రవారం సీతారాం బాగ్ పరిసరాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మీడియాతో మాట్లాడుతూ, నగరంలో జరగనున్న శ్రీరాముడి శోభాయాత్ర ప్రశాంతంగా సాగేందుకు పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని వెల్లడించారు. ఈ యాత్ర ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు సీతారాం బాగ్ ఆలయం నుంచి ప్రారంభమై, రాత్రి 10 గంటల కల్లా ముగిసేలా పక్కా రూట్ మ్యాన్ సిద్ధం చేశామని తెలిపారు. ఇప్పటికే పలు శాఖల అధికారులతో కలిసి యాత్ర సాగే మార్గాలను క్షుణ్ణంగా పరిశీలించామని, ఎక్కడా ఎటువంటి ఆటంకాలు కలగకుండా డ్రోన్లు, సీసీ టీవీ కెమెరాల ద్వారా నిరంతరం నిశితంగా పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. ఈ భారీ శోభాయాత్ర కోసం దాదాపు 3 వేల మంది సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు వివరించారు. అంతకుముందు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, కలిసి ఆయన శ్రీ సీతారామచంద్ర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా భద్రాద్రి

భద్రాచలం భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానాన్ని అంతర్జాతీయ స్థాయి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆలయ అభివృద్ధికి సంబంధించిన 3 దశల మాస్టర్ ప్లాన్‌ను ఖరారు చేశారు. ఈ భేటీలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొని, దక్షిణ అయోధ్యగా పిలుచుకునే భద్రాద్రి వైభవాన్ని చాటేలా అభివృద్ధి పనులు ఉండాలని నిర్ణయించారు.ఆగమశాస్త్ర నిబంధనలకు, ఆలయ సహజత్వానికి ఎలాంటి భంగం కలగకుండా ఈ పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా 2027లో రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని, మొదటి దశ పనులను 2027 మార్చి 31 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా పుష్కర ఘాట్ల నిర్మాణం, భక్తులకు అవసరమైన క్యూ లైన్లు, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.




నిజామాబాద్ పట్టణంలో ఖిల్లా రామాలయంలో శ్రీ రామ నవమి పర్వదినోత్సవం సందర్భంగా సతీ సమేతంగా సీతా రామ కల్యాణోత్సవం లో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్

# బండి సంజయ్ పాటల వీడియోలు విడుదల.

**ఆర్ఎస్ఎస్ గీతాలను ఆలపించిన కేంద్ర మంత్రి.**

**సంగీత స్వరాలు సమకూర్చిన వందేమాతరం శ్రీనివాస్.**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాడిన ఆర్ఎస్ఎస్ గీతాల వీడియోలు విడుదలయ్యాయి. గళమెత్తి పాడాలి, మాతృమూర్తి పదాల ముందర అనే రెండు పాటల వీడియోలను శుక్రవారం కరీంనగర్ విడుదల చేశారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి శత వసంతాలు పూర్తయిన నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ గీతాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలనే సంకల్పంతో బండి సంజయ్ ఈ గీతాలను ఆలపించారు. బండి సంజయ్ చిన్నప్పటి నుండి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లో పనిచేశారు. జాతీయవాదం, హిందుత్వ సిద్ధాంతాలను పూర్తిగా పుణికి పుచ్చుకున్న బండి సంజయ్ చిన్ననాటి నుండి పాడేవారు.పలు అంతర్గత సమావేశాల్లో, సభల్లో సంజయ్ దేశభక్తి గీతాలు పాడేవారు. ఈ నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ శతవసంతాలు పూర్తయిన సందర్భంగా ఆర్ఎస్ఎస్ సిద్దాంతాలను సామాన్య ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని సన్నిహితుల సూచించడంతో బండి సంజయ్ ఈ గీతాలను విడుదల చేశారు. వీడియోలకు సంబంధించి ప్రోమో విడుదలైన కొన్ని గంటల్లో సోషల్ మీడియాలో హల్ చల్ చేశాయి.శుక్రవారం శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా కరీంనగర్ లోని మహాశక్తి ఆలయంలో వేలాది మంది భక్తులు, చిన్నారుల సమక్షంలో బండి సంజయ్ ఈ గీతాల వీడియోలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి రచయిత ఆకుల నాగేశ్వర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

# గత ఐదేళ్లలో ఏపిలో నమోదైన ఫోక్సో,ఎఫ్.టి.ఎస్.సి.కేసుల వివరాలను తెలియజేయండి

**లోక్ సభలో భారత ప్రభుత్వాన్ని కోరిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**

**సానుకూలంగా స్పందించిన కేంద్ర చట్టం, న్యాయ శాఖ మంత్రిత్వశాఖ**

**లిఖితపూర్వక సమాధానమిచ్చిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్**



చిత్తూరు గత ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్లో నమోదైన ఫోక్సో,ఎఫ్.టి.ఎస్.సి.కేసుల వివరాలను తెలియజేయాలని భారత ప్రభుత్వాన్ని కోరారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. తాను లేవనెత్తిన ప్రశ్నలకు సానుకూలంగా స్పందించిన కేంద్ర చట్టం,న్యాయ ,మంత్రిత్వశాఖామంత్రి, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ లిఖితపూర్వక సమాధానమిచ్చినట్లు తెలిపారు.ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు మార్గనిర్దేశంలో పని చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రయోజనాల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఫోక్సో,ఎఫ్.టి.ఎస్.సి.చట్టాలు, వాటి పనితీరుకు సంబంధించిన వివరాలను తెలియజేయాలని భారత ప్రభుత్వాన్ని కోరారు. వాటిలోని ముఖ్యాంశాలను పరిశీలిస్తే... దేశంలో గత ఐదేళ్లలో రాష్ట్రాల వారీగా నమోదైన పోక్సో కేసుల సంఖ్య ఎంత..? పూర్తయిన పోక్సో కేసుల సంఖ్య..? ఎఫ్ టి ఎస్ సి పథకం క్రింద దేశంలో మొత్తం ఎన్ని ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులు (ఎఫ్ టి ఎస్ సి) ఏర్పాటు చేయబడ్డాయి, ప్రస్తుతం ఎన్ని కోర్టులు పనిచేస్తున్నాయి..? ఎఫ్ టి ఎస్ సి పథకం క్రింద ప్రారంభం నుండి రాష్ట్రాల వారీగా కేటాయించిన, విడుదల చేసిన వినియోగించిన నిధుల వివరాలు? ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేసిన ఎఫ్ టి ఎస్ సి ల వివరాలు, గత ఐదేళ్లలో ప్రతి ఎఫ్ టి ఎస్ సి కి విడుదల చేసిన నిధుల మొత్తం, ప్రతి కోర్టు పూర్తి చేసిన పోక్సో కేసుల సంఖ్య ఎంత ..? అన్న అంశాలకు సంబంధించిన వివరాలను తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరగా.., తక్షణం స్పందించిన కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్..,లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు.న్యాయస్థానాలం అందజేసిన సమాచారం ప్రకారం, 2026 జనవరి నాటికి,29రాష్ట్రాలు,కేంద్రపాలిత ప్రాంతాల్లో 774 ఎఫ్ టి ఎస్ సి లు, 398 ఎక్స్‌క్లూజివ్ పోక్సో (ఇ-పోక్సో) కోర్టులు పనిచేస్తున్నాయని తెలియజేశారు. ఎఫ్ టి ఎస్ సి స్కీమ్ క్రింద ఎక్స్‌క్లూజివ్ పోక్సో కోర్టులతో సహా ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులు (ఎఫ్ టి ఎస్ సి) లు నమోదు చేసిన, పూర్తి చేసిన కేసుల సంఖ్య- 11,790 5,725.. గా పేర్కొన్నారు

# కన్నుల పండుగగా రాజన్న ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం

## ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర మంత్రి, ప్రభుత్వ విప్

**ప్రజాబలం ప్రతినిధి వేములాడ మార్చి -27** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయ పార్కింగ్ ప్రాంగణంలోని శివార్చన వేదికపై శ్రీ సీతారాముల











స్వామివారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదికను రంగురంగుల పూలతో, మామిడి ఆకులు, అరటి తోరణాలతో అలంకరించారు. స్వామివార్ల కళ్యాణానికి ప్రభుత్వం తరఫున రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి కన్యాదాతలుగా మరింగంటి విజయసారథి?కర్ణ దంపతులు పాల్గొన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి శ్రీ సీత రామస్వామి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వాళ్లను దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. కళ్యాణోత్సవానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ కుమార్ తరఫున పట్టు వస్త్రాలను ఆలయానికి పంపించారు. ఈ పట్టు వస్త్రాలను ఆలయ అధికారులకు అందజేసి స్వామివారి కళ్యాణోత్సవానికి సమర్పించారు. శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ కి ప్రభుత్వ యంత్రాంగానికి ఆలయ ఈవో ఎల్. రమాదేవి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం సాఫల్యానికి కృషి చేసిన ఆలయ ఉద్యోగులు, వేద పండితులు, అర్చకులు మరియు ఇతర సిబ్బందికి ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం అనంతరం సీతారాముల పల్లకి సేవ





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 27 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఒక తండ్రికి కొడుకు మీద ఉన్న ప్రేమ, ఒక కొడుక్కి తండ్రి మీద ఉన్న గౌరవం, ఒక భర్తకు భార్య మీద ఉన్న బాధ్యత, ఒక భార్యకు భర్త మీద ఉన్న నమ్మకం, ఒక అన్నకి తమ్ముడు మీద ఉన్న విశ్వాసం, ఒక తమ్ముడికి అన్న మీద ఉన్న మమకారం, ఒక మనిషిలోని బలం, మరో మనిషిలోని స్వార్థం, ఇంకొకరిలో కామం, ఒకరి ఎదురుచూపులు, మరొకరి వెతుకులాటలు, అండగా నిలిచిన మనుషులు, అన్నీ కలిపి మనిషిని మనిషిగా బతకడానికి నేర్పించే నిఘంటువు, (అదే రామాయణం) శ్రీరామ నవమి సందర్భంగా ఆందోల్ నియోజకవర్గం లోని, వివిధ మండల గ్రామాలలో అంగరంగ వైభవంగా ఈరోజు సీతారాముల కళ్యాణం జరిపించడం జరిగింది, అలాగే అన్నదాన కార్యక్రమాలు కూడా చేపట్టారు, పుల్కల్ మండలం ఎస్,ఇటిక్యాల, గ్రామంలో శ్రీ సీతారామ కళ్యాణం సర్పంచి స్వప్న సురేందర్ గౌడ్, ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపించారు, అనంతరం సాయంత్రం, సీతారాముల పల్లకి సేవ ఊరేగించారు, ఈ కార్యక్రమానికి అన్నదాత స్థానికంగా ఉన్నటువంటి రైస్ మిల్ ఓనర్ రామ్ చందర్, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు యువకులు పెద్దలు, పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు,

## పోలీసుల అదుపులో బస్సు డ్రైవర్, యజమాని హరికృష్ణ

ఒంగోలు,మార్చి 27 ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలో జరిగిన ఘోర బస్సు ప్రమాదం తెలుగు రాష్ట్రాలను కలచివేసింది. 14 మంది ప్రాణాలను బలిగొన్న ఈ విషాద ఘటనపై పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. ప్రమాదానికి డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రాథమిక విచారణలో తేలడంతో, బస్సు డ్రైవర్ యువరాజుతో పాటు యజమాని హరికృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. డ్రైవర్‌ను ప్రధాన నిందితుడిగా చేరుస్తూ సెక్షన్ 304ఏ కింద కేసు నమోదు చేశారు. ప్రస్తుతం వీరిద్దరిని పోలీసులు విచారిస్తున్నారు. విచారణ ముగిసిన అనంతరం కోర్టులో హాజరుపరచనున్నారు. కోర్టు వీరికి రిమాండ్ విధించే అవకాశం ఉంది. టిప్పర్ లారీని ఢీకొట్టిన ఈ ప్రమాదంలో 13 మంది సజీవ దహనం కాగా, చికిత్స పొందుతూ ఒక బాలుడు మరణించాడు.

# పెట్రోల్, డీజిల్ పై అదనపు ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గింపు

న్యూఢిల్లీ,మార్చి 27 అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతల వేళ దేశవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగే అవకాశం ఉన్నందున, భారత ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ పై అదనపు ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గించింది. గురువారం విడుదల చేసిన జీవో ప్రకారం, పెట్రోల్ పై అదనపు ఎక్సైజ్ ట్యాక్స్ లీటరుకు రూ.13 నుంచి రూ.3కి తగ్గించారు. డీజిల్ పై ఎక్సైజ్ సుంకం లీటరుకు రూ.10 నుంచి 0కి తగ్గించారు. కేంద్రం చేసిన పన్నుల తగ్గింపు వల్ల సామాన్య వినియోగదారులకు పెట్రోల్ తక్కువ ధరకు లభించే అవకాశం లేదని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఎందుకంటే, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు పంపు విక్రయాలపై ఎదుర్కొంటున్న భారీ నష్టాలను భర్తీ చేసుకోవడానికి ఈ తగ్గింపును అవే వినియోగించుకునే అవకాశం ఉంది. పెట్రోల్, డీజిల్ ధరలు ప్రస్తుతానికి యథాతథంగా ఉండనున్నాయి. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ ధరలు బ్యారెల్‌కు 100 అమెరికన్ డాలర్లు దాటాయి. దీనివల్ల ప్రస్తుతం ఓఎంసీలు విక్రయించే ప్రతి లీటరు పెట్రోల్ లేదా డీజిల్‌పై రూ. 48.8 నష్టపోతున్నాయి. రష్యా కంపెనీ రోస్నెఫ్ట్, కేసాని ఎంటర్‌ప్రైజెస్ మద్దతు ఉన్న దేశీయ అతిపెద్ద ప్రైవేట్ ఇంధన విక్రయ సంస్థ నయారా ఎనర్జీ, పెట్రోల్, డీజిల్ ధరలను రూ. 5.3, రూ. 3 పెంచిన తరువాత రోజే ప్రభుత్వం ఈ ఎక్సైజ్ సుంకం తగ్గింపు నిర్ణయం తీసుకుంది. ఇరాన్ హర్మూజ్ జలసంధిపై ఆంక్షలు విధించిన కారణంగా ఏర్పడిన ప్రపంచ ఇంధన సంక్షోభం సమయంలో కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. హర్మూజ్ జలమార్గం ప్రపంచానికి ఒక ముఖ్యమైన ఇంధన సరఫరా మార్గం. 20 నుండి 25 మిలియన్ బ్యారెల్స్ ముడి చమురు, దాదాపు 10 బిలియన్ క్యూబిక్ అడుగుల గ్యాస్ ఈ మార్గం ద్వారా సరఫరా అవుతుంది. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వం మొదటిసారిగా ఏవియేషన్ టర్బైన్ ఇంధనంపై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని విధించింది. కొత్త నిబంధనల ప్రకారం, ఏటీఎఫ్ పై లీటరుకు ?50 పన్ను నిర్ణయించారు. మినహాయింపు తరువాత, ఎఫెక్టివ్ రేటు లీటరుకు 29.5కి తగ్గించారు. ఇది విమానయాన సంస్థల వ్యయాన్ని పెంచే అవకాశం ఉంది. ప్రభుత్వం పెట్రోల్ పై పన్నును పూర్తిగా తొలగించింది. అయితే డీజిల్ పై లీటరుకు ?18.5 చొప్పున నిర్ణయించింది. ఎగుమతుల కోసం పెట్రోల్, డీజిల్ , ఏటీఎఫ్ పై అనేక సుంకాల నుండి మినహాయింపు ఇచ్చారు. దీనితో పాటు 2022లో అమలులోకి వచ్చిన విండ్‌ఫాల్ టాక్స్ కూడా రద్దు చేశారు. దీనివల్ల దేశీయ చమురు కంపెనీలకు ఉపశమనం లభిస్తుంది. ఈ మార్పులన్నీ అమలులోకి వచ్చాయి. కేంద్ర ప్రభుత్వం గురువారం తన వైఖరిని మరోసారి స్పష్టం చేసింది.

భారత్ వద్ద సుమారు 60 రోజులకు సరిపడా చమురు నిల్వలు, 30 రోజులకు సరిపడా ఎల్‌పీజీ సిలిండర్లు ఉన్నాయని తెలిపింది. కొరత గురించి వస్తున్న నివేదికలను కొట్టిపారేసింది. ముడి చమురు, ఎల్‌పీజీ దిగుమతులను పెంచడానికి ప్రభుత్వం కొత్త ఒప్పందాలను వేగవంతం చేసినట్లు పరిశ్రమ వర్గాలు తెలిపాయి. పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి ఈ వారం పార్లమెంటులో మాట్లాడుతూ, భారత్ లోని మూడు వ్యూహాత్మక నిల్వ కేంద్రాలలో ప్రస్తుతం సుమారు 3.372 మిలియన్ టన్నుల చమురు ఉందని, ఇది వాటి గరిష్ట సామర్థ్యంలో మూడింట రెండు వంతులని తెలిపారు.

# రీల్స్ పిచ్చి

హైదరాబాద్,మార్చి 27 సాధారణ గృహిణిగా జీవితాన్ని ప్రారంభించి, ఇన్‌స్టా రీల్స్‌తో సోషల్ మీడియాలో గుర్తింపు తెచ్చుకుని, చివరికి ఉగ్రవాద కార్యకలాపాల్లో చిక్కుకున్న సయీదా బేగం కథ ఇది. పాతబస్తీ చంచల్‌గూడకు చెందిన 38 ఏళ్ల సయీదా బేగం, తెలియక ఉగ్రవాదుల ఉచ్చులో చిక్కుకుందా లేక వలపు వలకు బలైందా అనే ప్రశ్నలు ఇప్పుడు తలెత్తుతున్నాయి. పదేళ్ల క్రితం విజయవాడకు చెందిన వ్యక్తితో సయీదాకు వివాహం జరిగింది. కానీ, మద్యానికి బానిసైన భర్త నిత్యం వేధించడంతో ఏడాది క్రితం ఆరేళ్ల కుమారుడితో కలిసి పుట్టింటికి వచ్చేసింది. ఇక్కడ స్థానికంగా ఇళ్లలో పనిచేస్తూ, తన తల్లిదండ్రులకు ఆసరాగా నిలిచింది. ఈ క్రమంలో తనలోని గజల్స్ పాడే నైపుణ్యాన్ని, వంటలు, కుట్టుపనులను ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ రూపంలో పోస్ట్ చేయడం మొదలుపెట్టింది. అనతికాలంలోనే ఆమెకు 30 వేల మంది ఫాలోవర్లు అయ్యారు. రీల్స్ ద్వారా డబ్బులు కూడా వస్తుండటంతో దాన్నే ఆదాయ మార్గంగా మార్చుకుంది. క్యాన్సర్‌తో బాధపడుతున్న తల్లి, రెండో పెళ్లి చేసుకోవాలని సయీదాపై ఒత్తిడి తీసుకువచ్చింది. దీంతో, తనకు ఒక తోడు కావాలంటూ సయిదా ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్ పెట్టింది. ఇదే అదనుగా భావించిన విజయవాడకు చెందిన ఓ ఉగ్రవాది, తాను పోలీసునంటూ పరిచయం చేసుకున్నాడు. తన భార్యతో గొడవలున్నాయని, ఆమెను వదిలేసి తననే పెళ్లి చేసుకుంటానని నమ్మబలికాడు. అతని మాటలు నమ్మిన సయీదా రోజూ వాట్సాప్‌లో చాటింగ్ చేసేది. సయీదాకు ఉన్న సోషల్ మీడియా ప్రభావాన్ని గమనించిన ఆ ఉగ్రవాది ఆమెను తమ కార్యకలాపాలకు ఒక అస్త్రంగా వాడుకోవాలని ప్లాన్ చేశాడు. ఆమెను కలిసి మాటలతో ఆకట్టుకుని, తమ ఉగ్రవాద సందేశాలను ఆమె ఇన్‌స్టా ఖాతా ద్వారా ప్రచారం చేసేలా ఒప్పించాడు. విదేశీ హ్యాండ్లర్ అల్-హకీమ్ షక్రూ మార్గదర్శకత్వంలో ఆమె సుమారు 7 రాష్ట్రాలకు చెందిన 42 మందితో ఒక వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసి తీవ్రవాద ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ఆమె కార్యకలాపాలపై నిఘా పెట్టిన విజయవాడ పోలీసులు, ఇటీవల సయీదా బేగంను అదుపులోకి తీసుకున్నారు. కాగా, అరెస్టుకు ముందు ఆమె తల్లిదండ్రులు ఒక పెళ్లి సంబంధం తీసుకురాగా, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనే షరతుతో ఆమె కొన్ని మెసేజ్‌లు, రీల్స్‌ను డిలీట్ చేసినట్లు సమాచారం.

# స్లో పాయిజన్ తో చంపేస్తున్నారు

హైదరాబాద్ మార్చి 27 హైదరాబాద్ నగరవాసుల ప్లేట్లలోకి చేరుతున్న ఆహారం స్వచ్ఛమైనది కాదు. ఓ పకడ్బందీ కల్తీ మాఫియా ప్రజలకు విషాన్ని పంచుతోంది. గత కొన్ని రోజులుగా తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ , పోలీసులు జరుపుతున్న ఆకస్మిక దాడులు సామాన్యులనుగ్ర్భ్భంతికి గురిచేస్తున్నాయి. బ్రాండెడ్ అవుట్‌లెట్ల నుంచి గల్లీలోని బేకరీల వరకు.. అన్నీ కల్తీ మయం అనే నిజం వెలుగు చూస్తోంది. హైదరాబాద్‌లోని కాటేదాన్, ముషీరాబాద్, బేగంబజార్ వంటి ప్రాంతాల్లో ఇటీవల జరిగిన దాడులు ఆహార రంగంలోని చీకటి కోణాన్ని బయటపెట్టాయి. మురిగిపోయిన కోడిగుడ్లతో కేకులు, డోనట్లు తయారు చేయడం.. నాసిరకం కొబ్బరి పొడిని బ్రాండెడ్ ప్యాకెట్లలో నింపి విక్రయించడం వంటి దారుణాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం చిన్న హోటళ్లే కాదు, హల్దీరామ్ వంటి పేరున్న బ్రాండెడ్ అవుట్‌లెట్లలో కూడా గడువు తీరిన స్వీట్లు, బూజు పట్టిన పదార్థాలు విక్రయిస్తుండటం పౌర సమాజాన్ని విస్మయానికి గురిచేస్తోంది. టీ పౌడర్‌లో రంగులు, కొబ్బరి పీచు కలపడం.. కుళ్ళిన మాంసాన్ని ఐస్ పెట్టి నిల్వ ఉంచి హోటళ్లకు సరఫరా చేయడం వంటివి చూస్తుంటే మనం తింటున్నది ఆహారమా లేక విషమా అన్న అనుమానం కలుగుతోంది. ఎఫ్ఎస్ఎస్ఏఐ నిబంధనలు కాగితాలకే పరిమితం కావడంతో, కల్తీ రాయుళ్లు బరితెగిస్తున్నారు. కనీస లైసెన్సులు లేని యూనిట్లు యథేచ్ఛగా నడుస్తున్నాయి. అధికారులు దాడులు చేసినప్పుడు మాత్రమే హడావిడి కనిపిస్తోంది కానీ, ఆ తర్వాత మళ్లీ పరిస్థితి మొదటికే వస్తోంది. కల్తీ టీ పొడి, కుళ్ళిన గుడ్లు, రసాయనాలు కలిపిన ఆహారం తీసుకోవడం వల్ల ప్రజలు దీర్ఘకాలిక అనారోగ్యాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు బేకరీ ఐటమ్స్ తిని ఫుడ్ పాయిజనింగ్‌కు గురవుతున్నారు. సోడియం బెంజోయేట్, సింథటిక్ రంగుల వంటి ప్రమాదకర రసాయనాల వాడకం క్యాన్సర్ వంటి వ్యాధులకు దారితీస్తోంది. పండుగల సమయాల్లో ఈ కల్తీ మాఫియా మరింతగా విజృంభిస్తోంది. కల్తీ చేసే వారికి కేవలం జరిమానాలు విధిస్తే సరిపోదు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిపై హత్యా యత్నం కేసులు నమోదు చేయాలని నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ వంటి అధికారులు ఇప్పటికే హెచ్చరించారు.

వారు చేస్తున్నది కూడా అదే. నమ్మి కొనుగోలు చేసి తింటోంది ఆహారం కాదు..స్లోపాయిజన్ అని తెలిసే సరికి మొత్తం నష్టం జరిగిపోతుంది. ఆరోగ్యం పాడవుతుంది. అటువంటి అవుట్‌లెట్లను శాశ్వతంగా మూసివేసి, వారి ట్రేడ్ లైసెన్సులను రద్దు చేయాలి. ఆహార భద్రత విషయంలో రాజీ పడితే, అది భావి తరాల ఆరోగ్యాన్ని పణంగా పెట్టడమే అవుతుంది.

# ఏప్రిల్ 25న వస్తున్నాము కవిత ప్రకటన



హైదరాబాద్ మార్చి 27 తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన రాజకీయ పార్టీ ఏర్పాటుపై కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25వ తేదీన తన పార్టీని అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిపారు. తాను సొంతంగా ఒక కొత్త రాజకీయ పార్టీని స్థాపించబోతున్నట్లు ఇప్పటికే ఆమె పలు సందర్భాల్లో వెల్లడించడం తెలిసిందే. మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లోని అధ్వయ కన్వెన్షన్‌లో ఏప్రిల్ 25న ఉదయం 8 గంటలకు పార్టీ ఆవిర్భావ సభను నిర్వహించనున్నట్లు కవిత పేర్కొన్నారు. ఈ వేదికపై పార్టీ పేరు, జెండాను ఆవిష్కరించనున్నట్లు ఆమె వివరించారు. నేడు శ్రీరామనవమి పర్వదినం కావడంతో, పార్టీకి సంబంధించిన కీలక అప్ డేట్ ఇస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కవిత స్పందిస్తూ, "ఇప్పటివరకు మగవాళ్లు పెట్టిన పార్టీలనే చూశారు. ఇప్పుడు ఓ తెలంగాణ ఆడబిడ్డగా నేను పార్టీ పెడితే ఎలా ఉంటుందో మీరే చూస్తారు" అని అన్నారు. తమ పార్టీలో యువత, మహిళలకు సముచిత స్థానం కల్పిస్తామని ఆమె హామీ ఇచ్చారు. తెలంగాణ జాగృతి ద్వారా ఇప్పటికే ప్రజల్లో ఉన్న కవిత, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి సొంత పార్టీతో అడుగుపెట్టనుండటం ఆసక్తి రేపుతోంది. పార్టీ విధివిధానాలు, భవిష్యత్ కార్యాచరణపై ఏప్రిల్ 25న పూర్తి స్పష్టత రానుంది.

# రాజధానిగా రాజముద్ర..

అమరావతి, మార్చి 27,వేల కోట్లతో నవ్యాంధ్ర రాజధాని నిర్మాణం. మిషన్ మోడ్‌లో పనులు. పెద్ద పెద్ద టవర్లు. ఇంటర్నేషనల్ లెవల్ స్టాండర్డ్స్‌తో నిర్మాణాలు. ఇలా ఏడాదిన్నరగా అమరావతి అన్‌స్టాపబుల్ అన్నట్లుగా దూసుకెళ్తోంది. గతానికి మించి కొత్త కలతో కళకళలాడటమే కాదు..సరికొత్తగా రూపుదిద్దుకుంటోంది. కానీ ఒక్కటే బాకీ ఉంది. అదే రాజధాని రాజముద్ర. రాజముద్ర పడితే ఇక నో ప్రాబ్లమ్. ఇటు రైతులు..అటు సీఎం చంద్రబాబు అందరి మదిలో ఉన్నమాట ఇది. ఇందుకోసం కూటమి సర్కార్ చేసిన ప్రయత్నాలన్నీ ఫైనల్ స్టేజ్‌కు చేరి..అమరావతికి హోదా దక్కేందుకు రూట్ క్లియర్ అవుతోంది.కూటమి సర్కార్ ప్రెజర్..కేంద్ర ప్రభుత్వ చర్యలు అన్నట్లుగా డెవలప్‌మెంట్ నడిచింది. కానీ సడెన్‌గా ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం అంటూ నోటిఫికేషన్ రిలీజ్ అయింది. ఈ నెల 28న ఏపీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశమై..ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని గుర్తించాలని కేంద్రాన్ని కోరుతూ తీర్మానం చేయనుంది. ఆ తీర్మానానికి గవర్నర్ ఆమోదం తెలిపిన వెంటనే నోటిఫికేషన్ జారీ కానుంది. దాన్ని కేంద్రానికి పంపించనుంది ఏపీ సర్కార్. ప్రస్తుత పార్లమెంట్ సెషన్‌లోనే విభజన చట్ట సవరణ బిల్లు పెట్టి..అమరావతిని ఏపీ రాజధానిగా బిల్ పాస్ చేయనున్నారు.అయితే రాజధానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపితే చాలు అంటున్నారు. కానీ ఫ్యూచర్‌లో సమస్యలు రాకుండా ఉండాలంటే అసెంబ్లీలో తీర్మానం చేయడమే బెటర్ అని భావిస్తున్నారట. పీఎంవో నుంచి అందిన సూచనల ప్రకారమే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి తీర్మానం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారట. అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ రాష్ట్ర విభజన చట్టంలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి కేంద్రం ఇప్పటికే సానుకూలంగా స్పందించింది. కేంద్రం డౌట్స్ అన్నింటిని క్లారిఫై చేసిన ఏపీ ప్రభుత్వం పూర్తి సమాచారాన్ని అందజేసింది. ఈ క్రమంలోనే ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాష్ట్ర విభజన చట్ట సవరణ బిల్లును ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం..ఏపీ అసెంబ్లీ నుంచి ప్రత్యేక తీర్మానం కోరినట్లు తెలుస్తోంది.రాష్ట్ర విభజన చట్టం ప్రకారం విభజిత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే కొత్త రాజధానిని ఎంచుకోవాలి. 2014 జూన్ 2ను అపాయింటెడ్ డేగా నిర్ణయిస్తూ, రెండు రాష్ట్రాలకు పదేళ్ల పాటు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉంటుందని చెప్పారు. ఇప్పటికే నిర్దేశిత పదేళ్ల కాలం పూర్తయింది. ఈలోపే ఏపీ ప్రభుత్వం కొత్త రాజధాని ఏర్పాటు చేసుకుంది. అయితే దానికి చట్టబద్ధత లేదని అపోహాలున్నాయి. 2015 ఏప్రిల్ 23నే అప్పటి ప్రభుత్వం రాజధాని అమరావతి అంటూ జీవో 97ను జారీ చేసింది. కానీ వైసీపీ అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరిట హైడ్రామా నడిచింది. 2024 ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చాక..మళ్లీ రాజధాని పనులు స్పీడ్ అయ్యాయి.ఈ క్రమంలోనే రాజధాని రైతుల నుంచి ప్రధాన డిమాండ్ ఒకటి వినిపిస్తూ వస్తోంది. అమరావతికి చట్టబద్ధత కల్పిస్తే..ఫ్యూచర్‌కు ఢోకా ఉండదని వాళ్లు సీఎం చంద్రబాబును రిక్వెస్ట్ చేశారు. భవిష్యత్‌లో ఎవరు అధికారంలో ఉన్నా.. రాజధానిని మార్చడానికి వీళ్లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. అయితే అమరావతిని రాజధానిగా గుర్తించే చట్టసవరణ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఆమోదింపజేయాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది.మొన్నటి కేంద్ర క్యాబినెట్ సమావేశంలోనే ఏపీ రాజధాని బిల్లును ఆమోదిస్తారని ప్రచారం జరిగింది. కానీ అసెంబ్లీ తీర్మానం లేకుండా బిల్లును ఆమోదించలేమని కేంద్ర న్యాయశాఖ చెప్పడంతో..లాస్ట్ మినిట్‌లో పక్కన పెట్టినట్లుగా టాక్ నడుస్తోంది. 28న అసెంబ్లీలో తీర్మానం ఆమోదించి పంపిన తర్వాత..ఏప్రిల్ 1న కేంద్ర క్యాబినెట్ భేటీలో బిల్లును ఆమోదించి అదే రోజు పార్లమెంటులో ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఆ తర్వాత రాష్ట్రపతి రాజముద్రతో గెజిట్ రిలీజ్ చేస్తారని అంటున్నారు.

# ఫ్యాన్ కింద ఉక్కపోతేనా

కడప, మార్చి 27, నియోజకవర్గాల పునర్విభజనతో వైసీపీ వైపు చూసే నేతల సంఖ్య పెరిగే అవకాశాలున్నాయన్నఅంచనాలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతమున్న 175 నియోజకవర్గాల నుంచి 263కు, ఏపీలో లోక్‌సభ స్థానాలు 25 నుంచి 38కి పెరగనున్నాయి. అంటే ప్రస్తుతమున్న నేతలకు తోడు అదనంగా మరో వంద మందికి పైగా నేతలకు వచ్చే ఎన్నికలలో టిక్కెట్లు దక్కనున్నాయి. అదే వైసీపీలో ఉంటే అడ్వాంటేజీ ఉంటుందన్న భావన నేతల్లో కలుగుతుంది. కూటమి కంటే ఫ్యాన్ పార్టీలో ఉంటేనే బెటర్ అని ఎక్కువ మంది సీట్లు ఆశిస్తున్న నేతలు భావిస్తున్నారు.కూటమిలో ఉండి టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తే సీటు వస్తుందో లేదో చివరకు వరకూ టెన్షన్ తప్పదు. ఎందుకంటే కూటమిలో టీడీపీ, బీజేపీ, జనసేన మూడు పార్టీలుండటంతో ఎవరికి ఏ స్థానం కేటాయిస్తారన్నది ఎవరికీ అంతుచిక్కదు. చివరి నిమిషంలో కూటమిలో ఏ పార్టీ అయినా పట్టుబడితే తాము ఆశించిన సీటు చేజారి పోయే అవకాశముంది. మొన్నటి ఎన్నికల్లోనూ అనేక మంది సీనియర్ నేతలకు, ఆశావహులకు టిక్కెట్లు దక్కకపోవడానికి కూటమిలో పొత్తుల వల్లనేనని చాలామంది రాజకీయ నేతలు అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గంలో కష్టపడ్డ తమకు గుర్తింపు రావాలంటే వైసీపీ అయితే బెటర్ అని భావించే అవకాశముంది.అదే వైసీపీలో చేరితే తాము గట్టిగా ప్రయత్నిస్తే టిక్కెట్ దక్కడం సులువవుతుందని ఎక్కువ మంది నేతలు నమ్ముతున్నారు. 263 శాసనసభ, 38 పార్లమెంటు నియోజకవర్గాల్లో పాత నేతలు కొందరు వెళ్లినా కొత్త వారికి అవకాశాలు వైసీపీలోనే దక్కుతాయని అప్ కమింగ్ లీడర్లు భావిస్తున్నారు. వైసీపీ సింగిల్ గా పోటీ చేస్తున్నందున పోటీ తక్కువగా ఉంటుందన్న ఆలోచనలో ఉన్నారు. అందుకే ఇప్పుడు రానున్న కాలంలో ఎక్కువ మంది నేతలు వైసీపీ వైపు వచ్చే అవకాశముందన్న అంచనాలు కూడా వినపడుతున్నాయి. టిక్కెట్ దక్కాలంటే ఫ్యాన్ కంటే పదిలం మరేది ఉండదన్న భావన ఎక్కువ మందిలో కలుగుతుంది. మరి రానున్న కాలంలో వైసీపీలో చేరికలు ఏ మాత్రం ఉంటాయన్నది చూడాలి.

# కొత్త నేతల కోసం పార్టీల ఎదురుచూపులు

విజయవాడ, మార్చి 27, ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తికరమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకవైపు వైసీపీలో నాయకత్వాన్ని ప్రశంసించే వారు కొందరైతే, క్షేత్రస్థాయిలో కష్టపడి పని చేసే వారు మరో వర్గంగా కనిపిస్తున్నారు. అదే పరిస్థితి టీడీపీ లో కూడా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురించి, మంత్రి నారా లోకేష్ గురించి ఎక్కువగా పొగిడే నాయకులు ఒకవైపు ఉంటే, నిశ్శబ్దంగా పని చేసే వారు మరోవైపు ఉన్నారుఇటీవల చంద్రబాబు నాయుడు కూడా ఈ విషయంపై స్పందిస్తూ, మాటలకంటే పని చేసే వారినే పార్టీ గుర్తిస్తుందని స్పష్టం చేశారు. మీడియా ముందు విమర్శలు చేయడం, ప్రత్యర్థి పార్టీలపై దాడి చేయడం ద్వారా మైలేజ్ పొందే ప్రయత్నాలను ఆయన తప్పుపట్టారు. ఇదే సమయంలో వైసీపీ)లో ఇలాంటి మందలింపులు బయటకు రావడం లేదు అనే అభిప్రాయం వినిపిస్తోంది. ఇక దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన అంశం కూడా ఇప్పుడు కీలకంగా మారింది. దాదాపు 50 శాతం వరకు నియోజకవర్గాలు పెరిగే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది.

ఆంధ్రప్రదేశ్‌లో కూడా సుమారు 88 అసెంబ్లీ స్థానాలు, 12 పార్లమెంట్ స్థానాలు పెరిగే అవకాశముందని వార్తలు వస్తున్నాయి. ఈ మార్పుల నేపథ్యంలో పార్టీలకు కొత్త నాయకుల అవసరం తప్పనిసరిగా మారింది.అయితే ఇక్కడే అసలు సమస్య కనిపిస్తోంది. బాగా చదువుకున్న నాయకులను ఎంపిక చేయాలని అనుకుంటే, అలాంటి వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. మరోవైపు సాధారణ స్థాయి నాయకులు ఉన్నా, వారిలో సామర్థ్యం ఎంత అనే ప్రశ్న ముందుకు వస్తోంది. కేవలం పొగడ్తలు చెప్పే వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో జెండా మోస్తూ పని చేసే కార్యకర్తలకు అవకాశాలు ఇవ్వాలనే ఆలోచన కూడా ఉంది. కానీ అక్కడ ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇచ్చే సిఫారసులు కూడా కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ కారణంగా సరైన వ్యక్తిని ఎంపిక చేయడం పార్టీలకు సవాల్‌గా మారింది. ప్రతి నియోజకవర్గంలో పరిస్థితులు ఒకేలా లేకపోవడం కూడా సమస్యను పెంచుతోంది.కొన్ని జిల్లాల్లో నాయకుల సంఖ్య ఎక్కువగా ఉండగా, మరికొన్ని ప్రాంతాల్లో సరైన నాయకత్వం కొరతగా ఉంది.

ఈ అసమతుల్యత కారణంగా పార్టీలకు నిర్ణయాలు తీసుకోవడం కష్టం అవుతోంది. భవిష్యత్తులో బలమైన నాయకత్వం అవసరం పెరుగుతుందని స్పష్టంగా కనిపిస్తోంది. మొత్తంగా చూస్తే, రాజకీయ పార్టీలకు ప్రస్తుతం నాయకుల ఎంపిక ఒక కీలక పరీక్షగా మారింది. సరైన వ్యక్తులను గుర్తించి అవకాశాలు ఇవ్వడం ద్వారా మాత్రమే భవిష్యత్తులో విజయాన్ని సాధించగలవు. ఇంకా రెండు సంవత్సరాల సమయం ఉన్న నేపథ్యంలో, నాయకులు తమ సామర్థ్యాన్ని నిరూపించుకునే అవకాశం ఉంది. అదే సమయంలో పార్టీలు కూడా జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# అడగడుగునా లోపాలే...

ఒంగోలు, మార్చి 27,మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదానికి బస్సు కండిషన్ కూడా ఒక కారణమన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.దారి మధ్యలో ప్రమాదానికి గురైన బస్సు రిపేరుకు గురయిన విషయాన్నిబాధితులు చెబుతున్నారు. యర్రగొండపాలెం సమీపంలో బస్సు రిపేర్ కావడంతో దానిని అరగంట సేపు మరమ్మతులు చేసి తిరిగి బయలుదేరాశారని ప్రయాణికులు చెబుతున్నారు. ఈరోజు తెల్లవారు జామున 4.20 గంటలకు టోల్ గేట్ బస్సు దాటింది. టోల్ గేట్ దాటిన యాభై నిమిషాలకు ప్రమాదం జరిగిందని, 5.20 గంటలకు బస్సు ప్రమాదానికి గురయిందని బాధితులు తెలిపారు.మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర ప్రమాదం బాధిత కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఇప్పటి వరకు 13 మంది మృతదేహాలను వెలికితీశారు. ప్రమాదం నేపథ్యంలో కీలక విషయం వెల్లడైంది. బస్సు కండీషన్‌పై అందులోని ప్రయాణికులు ముందుగానే ఆందోళన వ్యక్తం చేశారు. కండీషన్ సరిగా లేదని డ్రైవర్‌తో చెప్పారు. దీంతో బస్సు సిబ్బంది యర్రగొండపాలెం వద్ద గంటసేపు నిలిపి మరమ్మతులు చేశారు. అనంతరం బయల్దేరిన కొంత సమయం తర్వాత మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద ఈ ఘోరం జరిగిపోయింది. బస్సు డ్రైవర్‌ను అధికారులు విచారిస్తే స్టీరింగ్ స్ట్రక్ అయిందని చెప్పినట్లు తెలిసింది.స్టీరింగ్ కూడా స్ట్రక్ అయిందని చెబుతున్నారు. అలాగే బస్సు కండిషన్ కూడా బాగా లేదని తాము గమనించినట్లు ప్రయాణికులు అంటున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షణాల్లో మంటలు అంటుకోవడంతో ఎవరూ తప్పించుకోలేకపోయారని, ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మొత్తం నలభై ఒక్క మంది ప్రయాణికులున్నారని చెబుతున్నారు. అందులో పదమూడు మంది చనిపోగా, 26 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని చెబుతున్నారు. మృతదేహాలు గుర్తు పట్టలేని విధంగా ఉండటంతో నెల్లూరు నుంచి ఫోరెన్సిక్ నిపుణులను రప్పిస్తున్నారు. ఆరోగ్యం విషమంగా ఉన్న వారిని ఒంగోలు ఆసుపత్రికి తరలించారు.

# మాటలు సరే... చేతలు ఎక్కడా

కడప, మార్చి 27, జగన్ మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానంలో 2024 ఎన్నికల ఓటమి ఒక పెద్ద కుదుపు. అయితే, ఓటమి తర్వాత ఆయన కేడర్‌లో ధైర్యం నింపడానికి, ప్రజల్లోకి వస్తానని పదేపదే చేస్తున్న ప్రకటనలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రేపు మాపు అంటూ కాలం గడుపుతున్న తీరుపై సొంత పార్టీలోనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.2024 జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు వైఎస్ జగన్ చేసిన ప్రకటనలను గమనిస్తే, ఆయన యాక్షన్ ప్లాన్ కేవలం ప్రకటనలకే పరిమితమైందని స్పష్టమవుతోంది. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత తొలిసారి పార్టీ నేతలతో మాట్లాడిన జగన్, "ప్రజల పక్షాన పోరాడతాం, త్వరలోనే జిల్లాల పర్యటనలు చేపడతాను" అని ప్రకటించారు. కానీ ఆ తర్వాత ఆయన పర్యటనలు కేవలం బెంగళూరు ప్యాలెస్‌కు, తాడేపల్లి క్యాంప్ ఆఫీసుకే పరిమితమయ్యాయి. అక్టోబర్ 2024 నుంచి జిల్లాల బాట పడతానని కేడర్ ను కలుస్తానని చెప్పారు. కానీ ఆ దసరా కూడా దాటిపోయింది.దసరా అనంతరం మీడియా ముందుకొచ్చిన జగన్, సంక్రాంతి తర్వాత జిల్లాల పర్యటనలు చేస్తానన్నారు. నియోజకవర్గాల నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతానన్నారు. వారంలో రెండ్రోజులు పాటు జిల్లాల్లోనే ఉంటానన్నారు. అది కూడా దాటిపోయింది. 2025 ఉగాది తర్వాత క్షేత్రస్థాయి పర్యటనలు ఉంటాయని, బస్సు యాత్ర చేసే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. కానీ అది కూడా దాటిపోయింది. ఇప్పటికే ఏడాది అయింది. కానీ ఆయన జనంలోకి మాత్రం రాలేదు.ఇప్పుడేమో వచ్చే ఏడాది నుంచి పాదయాత్ర ప్రారంభిస్తానని జగన్ చెప్తున్నారు. అంతేకాదు.. పాదయాత్రలో చంద్రబాబుకు సినిమా చూపిస్తానంటున్నారు. ఇలాంటి ప్రకటనలు కేడర్ లో తాత్కాలిక ఉత్సాహం నింపుతున్నాయి కానీ, ఇలాంటి వాటి వల్ల పార్టీకి కలిగే ప్రయోజనం ఏమీ ఉండదు. గతంలో ఆయన ఇచ్చిన స్టేట్ మెంట్లలో ఒక్కటి కూడా నెరవేర్చలేదు. దీంతో ఇప్పుడు పాదయాత్ర కూడా స్టేట్ మెంట్ కు పరిమితమైపోయే అవకాశం ఉందనే ఊహాగానాలే ఎక్కువగా వినిపిస్తున్నాయి.ఇదిగో వచ్చేస్తున్నా, అదిగో వచ్చేస్తున్నా అని చెప్పిన మరుసటి రోజే జగన్ బెంగళూరు వెళ్లిపోతున్నారు. దీంతో కేడర్ కి ఇలాంటి స్టేట్ మెంట్స్ వినడం అలవాటైపోయింది. వాళ్లు కూడా పెద్దగా పట్టించుకోవడం మానేస్తున్నారు. ఈ సారైనా చెప్పిన మాట మీద నిలబడితే బాగుంటుందని కేడర్ కోరుకుంటోంది. జగనన్న మాట తప్పడు, మడమ తిప్పడు అని కేడర్ చెప్పుకుంటూ ఉంటుంది. కానీ ఇప్పుడు ఆయన చేతలు స్టేట్ మెంట్స్ కే పరిమితం అవుతుండడంతో కేడర్ లోనే అనుమానాలు మొదలవుతున్నాయి.

# ఇతర రాష్ట్రాలకు జనసేన.

పవన్ కళ్యాణ్ తన పార్టీని కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం చేయకుండా, ఇతర రాష్ట్రాల్లోనూ విస్తరించే దిశగా అడుగులు వేస్తున్నారు. ముఖ్యంగా పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో మాజీ ఎమ్మెల్యే పి.ఎస్. ప్రకాష్ వంటి నేతలు పార్టీలో చేరడం జనసేన జాతీయ విస్తరణ ప్రయత్నాలకు ప్రారంభం అనుకోవచ్చు. జనసేన పార్టీ ప్రస్థానంలో 2024 ఎన్నికలు ఒక మైలురాయిగా నిలిచాయి. ఆంధ్రప్రదేశ్‌లో 100% స్ట్రైక్ రేట్‌తో విజయం సాధించిన తర్వాత, పవన్ కళ్యాణ్ ఇప్పుడు తన రాజకీయ దృష్టిని పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణ . తమిళనాడు వైపు మళ్లిస్తున్నారు. బెంగళూరులోని చిక్‌పేట్ మాజీ ఎమ్మెల్యే పి.ఎస్. ప్రకాష్ పార్టీలో చేరడం ద్వారా కర్ణాటకలో ఉన్న తెలుగు జనాభా మరియు, పవన్ కళ్యాణ్ అభిమాన గణం మద్దతును ఓటు బ్యాంకుగా మార్చుకోవాలని ఆయన భావిస్తున్నారు. ఇది కేవలం ఒక చేరిక మాత్రమే కాదు, కర్ణాటక రాజకీయాల్లో జనసేన ముద్ర వేయడానికి వేసిన తొలి అడుగుగా విశ్లేషకులు భావిస్తున్నారు.పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన త్రిశూల్ వ్యూహంలో పార్టీ విస్తరణ ఒక కీలకమైన భాగం. ఈ వ్యూహం ప్రకారం.. పార్టీ కేవలం ఒక వ్యక్తి చరిష్మాపై ఆధారపడకుండా, ఇతర రాష్ట్రాల్లో కూడా క్షేత్రస్థాయి నాయకత్వాన్ని నిర్మించడమే లక్ష్యం. కర్ణాటకలోని బళ్లారి, రాయచూరు, బెంగళూరు వంటి ప్రాంతాల్లో తెలుగు మాట్లాడే ప్రజలు అధికంగా ఉండటం జనసేనకు కలిసొచ్చే అంశం. గతంలోనే కర్ణాటక ఎన్నికల సమయంలో పవన్ నిర్వహించిన ప్రచారానికి వచ్చిన స్పందనను చూసి, అక్కడ సొంతంగా క్యాడర్‌ను నిర్మించుకుంటే భవిష్యత్తులో కింగ్ మేకర్‌గా ఎదిగే అవకాశం ఉందని ఆయన అంచనా వేస్తున్నారుకేవలం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో భాగస్వామిగా ఉండటమే కాకుండా, దక్షిణాది రాష్ట్రాల్లో ఒక బలమైన ప్రాంతీయ శక్తిగా ఎదగాలన్నది పవన్ దీర్ఘకాలిక లక్ష్యం. సనాతన ధర్మం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ఆయన చేస్తున్న ప్రసంగాలు ఇతర రాష్ట్రాల్లోని యువతను కూడా ఆకర్షిస్తున్నాయి. కర్ణాటకలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ చేరికతో అక్కడ జనసేన జెండా అధికారికంగా ఎగరడం ప్రారంభమయింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లేదా తదుపరి అసెంబ్లీ ఎన్నికల్లో కర్ణాటకలోని కొన్ని స్థానాల్లో పోటీ చేయడం ద్వారా తన సత్తా చాటాలని జనసేనాని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.కర్ణాటక తర్వాత పవన్ చూపు తెలంగాణ , తమిళనాడుపై ఉంది. తెలంగాణలో ఇప్పటికే జనసేనకు బలమైన అనుచరగణం ఉంది, అక్కడ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాలను కూడా ముమ్మరం చేశారు. పొరుగు రాష్ట్రాల్లోని నేతలు జనసేన సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పార్టీలోకి రావడం అనేది పవన్ కళ్యాణ్ రాజకీయ పరిణతిని , పెరుగుతున్న ఆయన జాతీయ స్థాయి ఇమేజ్‌ను సూచిస్తోంది. ముఖ్యంగా బీజేపీతో ఉన్న మిత్రధర్మం . కేంద్రంలో ఆయనకు ఉన్న ప్రాముఖ్యత ఈ విస్తరణకు మరింత తోడ్పడుతున్నాయి. ఇతర రాష్ట్రాల్లో విస్తరణ అనేది అంత సులభమైన విషయం కాదు. అక్కడ ఇప్పటికే స్థిరపడిన ప్రాంతీయ పార్టీలను, జాతీయ పార్టీలను ఢీకొని నిలబడాలంటే కేవలం అభిమానం సరిపోదు, బలమైన ఆర్థిక వనరులు, క్షేత్రస్థాయి యంత్రాంగం అవసరం. పి.ఎస్. ప్రకాష్ వంటి సీనియర్ నేతల అనుభవం కర్ణాటకలో పార్టీ పునాదులు వేయడానికి ఉపయోగపడవచ్చు. పవన్ కళ్యాణ్ తన సినిమాలను పక్కన పెట్టి పూర్తిస్థాయిలో ఇతర రాష్ట్రాలపై దృష్టి సారిస్తేనే ఈ విస్తరణ కల సాకారమయ్యే అవకాశం ఉందని ఎక్కువ మంది నమ్మకం.

## తల రాతను మార్చలేం కానీ.. తలకు హెల్మెట్ పెట్టి చావును తప్పించవచ్చు

## రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ ఎస్సై నరేష్.



జొన్నాడ (ఆలమూరు) హెల్మెట్ భారం కాదు.. మన ప్రాణానికి రక్షణ కవచమని మన కోసం ఇంట్లో ఎదురుచూసే ప్రాణాలున్నాయని, హెల్మెట్ ధరించడం మర్చిపోకూడదని, తల రాతను మార్చలేం కానీ... తలకు హెల్మెట్ పెట్టి చావును తప్పించుకోవచ్చునని రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ అన్నారు. ఆలమూరు మండలం జొన్నాడ నుండి మడికి వరకు 216ఏ జాతీయ రహదారిపై వెళ్ళు ద్విచక్ర వాహనదారులకు ఆలమూరు ఎస్సై జి నరేష్ తో కలిసి హెల్మెట్ దారణపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ విద్యాసాగర్ మాట్లాడుతూ హెల్మెట్ ధరించి మీ ప్రాణాలు కాపాడుకోవాలని, రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా హెల్మెట్లు ధరించాలని అన్నారు. స్టైల్ కోసం హెల్మెట్ వదలద్దని, మన లైఫ్ కోసం హెల్మెట్ మరువద్దని, బైక్ రేస్ కాదు.. హెల్మెట్ లేకపోతే నీజీవితం లాస్ అని మీ తల మీ కుటుంబానికి ఆస్తిని దానిని జాగ్రత్తగా చూసుకోండని హెచ్చరించారు. అనంతరం హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ప్రధాన ఉపయోగాలను వివరిస్తూ ప్రాణాపాయం నుండి రక్షణ రోడ్డు ప్రమాదాల్లో సంభవించే మరణాలలో 80% పైగా తలకు తగిలిన గాయాల వల్లే జరుగుతాయని, హెల్మెట్ ధరించడం వల్ల మెదడుకు గాయం అయ్యే ప్రమాదం 70% నుండి 80% వరకు తగ్గుతుందని, కంటి రక్షణ హెల్మెట్ ముందు ఉండే గ్లాస్ ప్రయాణ సమయంలో గాలి, ధూళి, పురుగులు, ఇసుక రేణువులు కంట్లో పడకుండా కాపాడుతుందని, దీనివల్ల దృష్టి మళ్ల కుండా ప్రశాంతంగా వాహనం నడపవచ్చునని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం వల్ల జరిమానాలు కట్టాల్సిన అవసరం ఉండదుని, ఇది మీ ఆర్థిక పొదుపుతో పాటు బాధ్యతా యుతమైన పౌరుడిగా గుర్తింపునిస్తుందని అన్నారు. అనంతరం హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ క్రెడిట్ వార్

విశాఖపట్టణం మార్చి 27, అనకాపల్లి జిల్లా నక్కపల్లి రాజయ్యపేట లో ఏర్పాటు కానున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ చుట్టూ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద క్రెడిట్ వార్ నడుస్తోంది. మార్చి 23, 2026న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ మెగా ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయగా, దీనిపై మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, దానికి టీడీపీ ఇచ్చిన కౌంటర్లు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయితాడేపల్లిలో అద్దంకి పార్టీ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో జగన్ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టుకు పునాది పడింది తన హయాంలోనే అని స్పష్టం చేశారు. 2022లో దావోస్ పర్యటనలో తాను ఆదిత్య మిట్టల్‌తో చర్చలు జరిపానని, నక్కపల్లితో పాటు పలు ప్రాంతాలను వారికి చూపించామని గుర్తు చేశారు. ఎన్నికలకు ముందే ఈ ప్లాంట్ ఖరారైందని, ఇప్పుడు చంద్రబాబు దీనిని తన ఖాతాలో వేసుకోవాలని చూడటం క్రెడిట్ చోరీ అని విమర్శించారు. జగన్ వ్యాఖ్యలపై టీడీపీ నేతలు ఘాటుగా స్పందిస్తున్నారు. గతంలో జగన్ ఒక ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ.. ఆర్సెలార్ మిట్టల్ ప్లాంట్ ఒడిశాలో వస్తోంది.. బాబు మాత్రం ఏపీకి వస్తుందంటూ జనం చెవిలో పూలు పెడుతున్నారు అని అన్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు. ఒడిశాకు వెళ్తుందన్న ప్లాంట్ ఇప్పుడు ఏపీకి ఎలా వచ్చింది? మీ హయాంలో ఒప్పందం జరిగితే అప్పుడే ఎందుకు శంకుస్థాపన చేయలేదు? అంటూ సోషల్ మీడియా వేదికగా నిలదీస్తున్నారు.సుమారు 1.36 లక్షల కోట్ల పెట్టుబడితో రానున్న ఈ ప్లాంట్, విశాఖ స్టీల్ ప్లాంట్ కంటే పెద్దదని ప్రభుత్వం చెబుతోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి లభిస్తుందని అంచనా. 2028 డిసెంబర్ నాటికి ఉత్పత్తి ప్రారంభం కావచ్చని అధికారులు వెల్లడించారు.ఒకవైపు వైఎస్సార్‌సీపీ మేము తెచ్చిన ప్రాజెక్టును బాబు వాడుకుంటున్నారు అని ప్రచారం చేస్తుంటే, మరోవైపు టీడీపీ జగన్ హయాంలో పరిశ్రమలు పారిపోయాయి.. కూటమి ప్రభుత్వం వల్లే పెట్టుబడులు వస్తున్నాయి అని కౌంటర్ ఇస్తోంది. ఈ క్రెడిట్ వార్ ప్రస్తుతం ఏపీ పాలిటిక్స్‌లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారింది.

# డేంజర్ లో ఆంధ్ర

## విజయనగరం టూ విజయవాడ

## బెజవాడలో ఉగ్రమూలాలు

విజయవాడ, మార్చి 27, ఏపీలో ప్రశాంత వాతావరణం ఉంటుందని అంతా భావిస్తారు. ఉగ్రవాద జాడలు, మతోన్మాదం అనేది లేకుండా ఇక్కడ ప్రజలు ప్రశాంతంగా ఉంటారని మిగతా రాష్ట్రాల వారి భావన. అన్ని మతాలవారు పరస్పరం గౌరవించుకుంటారని కూడా మంచి పేరు ఉంది. ముఖ్యంగా మిగతా రాష్ట్రాల మాదిరిగా ఇస్లామిక్ ఉగ్రవాద జాడలు అస్సలు లేవు అనేది గత కొన్నాళ్లుగా ఉన్న మాట. పక్కనే ఉన్న తెలంగాణలో, కర్ణాటక తో పాటు తమిళనాడులో ఉగ్రవాద కార్యకలాపాలు ఎప్పటికప్పుడు బయటకు వస్తూ వచ్చాయి. కానీ ఏపీలో మాత్రం ఆ పరిస్థితి లేదు అని అందరూ ఒక అంచనాకు వచ్చారు. అయితే ఆ అంచనాలు తప్పు అని ఇప్పుడు తేలుతోంది. గత ఏడాదిగా జరుగుతున్న పరిణామాలు చూస్తే మాత్రం ఏపీలో కూడా ఇస్లామిక్ ఉగ్రవాదం శరవేగంగా విస్తరిస్తోందని అర్థం అవుతోంది. ఆపరేషన్ సింధూర్ తర్వాత పాకిస్తాన్ మూలాలు ఉన్న 21 మంది ఉగ్రవాద సానుభూతిపరులు పట్టు పడడం ఆందోళన కలిగిస్తోంది. ఇతర ప్రాంతాల్లో విద్వేషాలు రెచ్చగొట్టి.. మతోన్మాదంతో ఇస్లామిక్ ఉగ్రవాదం పై నడిచిన చాలామందికి ఏపీ ఇప్పుడు సేఫ్ సెంటర్ గా మారింది. అప్పుడెప్పుడో కోయంబత్తూర్ పేలుడుకు సంబంధించి ఉగ్రవాదులైన నిందితులు మన ఏపీలోనే తలదాచుకున్నారు. స్థానిక యువతులతో వారి వివాహం కూడా జరిగింది. సాధారణ పౌరులు మాదిరిగా టైలర్లు, మాంసం విక్రయించే వారిగా చలామణి అవుతున్నారు. కడప, కర్నూలు, నెల్లూరు జిల్లాల్లో పెద్ద ఎత్తున ఉగ్రవాద సానుభూతిపరుల అరెస్టులు కూడా జరిగాయి. ఎక్కడెక్కడో విద్వేషాలకు పాల్పడి ఏపీకి వస్తున్నారు. ఇక్కడి వారితో ఇట్టే కలిసిపోతున్నారు. గత ఏడాది విజయనగరంలో ఉగ్ర మూలాలు వెలుగులోకి వచ్చాయి. ఇద్దరు అరెస్టయ్యారు. అందులో ఒకరు సాఫ్ట్వేర్ ఇంజనీర్ కూడా. ఆయన తండ్రి పోలీస్ శాఖలో పని చేస్తున్నారు. ఆయన సోదరుడు పోలీస్ శాఖలో పని చేస్తున్నారు. ఉద్యోగ నిమిత్తం హైదరాబాద్ వెళ్ళిన ఆ యువకుడు మతోన్మాద ఉగ్రవాదానికి ఆకర్షితుడయ్యాడు. పాకిస్తాన్ ఉగ్రవాదం మూలాలు ఉన్న సంస్థలో సభ్యుడిగా చేరాడు. విధ్వంసాలకు అవసరమైన బాంబులు తయారు చేసే పనిలో కుదిరాడు. విజయనగరం కేంద్రంగా మారుమూల ప్రాంతాల్లో ఆ బాంబు ప్రయోగాలు కూడా చేశాడు. కానీ జాతీయస్థాయిలో నిఘా వర్గాల సమాచారంతో పట్టుబడ్డాడు. జాతీయస్థాయిలో ఉన్న నెట్వర్క్ అంత దొరికిపోయింది. గత ఏడాది కాలంగా ఏపీలో పరిణామాలు చూస్తుంటే మాత్రం శరవేగంగా మతోన్మాద ఉగ్రవాదం విస్తరిస్తున్నట్లు స్పష్టమవుతోంది.



విజయవాడలోముగ్గురు ఉగ్ర మూలాలు ఉన్న వ్యక్తులు పట్టుబడ్డారు. వారు ఒక సామాన్య వ్యక్తులు. ఒకరు ఓలా డ్రైవర్ గా ఉన్నారు. మరొకరు బిర్యాని పాయింట్ లో సేల్స్ మ్యాన్. ఇంకొకరు ఆటో గ్యారేజీలో పనిచేసే చిరు ఉద్యోగి. విజయవాడ వింజ్ పేటలో ఉండే మహమ్మద్ రహమతుల్లా? అబ్దుల్ రజాక్ వీధిలో ఉండే మిర్జా సోహైల్ బేగిని, భవానిపురం లో మహమ్మద్ తానిష్ ఇలా ఈ ముగ్గురు విజయవాడలో వేరువేరు ప్రాంతాల్లో పట్టుబడ్డారు. వీరిని కలిపింది ఆల్ మాలిక్ ఇస్లామిక్ యూత్ అనే సోషల్ మీడియా గ్రూప్. ఈ ఆల్ మాలిక్ ఇస్లామిక్ యూత్ కు ఆల్ ఖైదాతో పాటు తిబనిజూ తో సంబంధాలు ఉన్నాయి. ఒకటి కాదు రెండు కాదు దాదాపు అన్ని రాష్ట్రాల్లో విస్తరించి ఉంది ఈ గ్రూపు. కేవలం మొత్తం అనే ఉన్మాదాన్ని చూపించి పెద్ద ఎత్తున యువతను ఆకర్షించాలన్నది ప్రణాళిక. విజయవాడలో ఈ ముగ్గురు అరెస్ట్ అయినప్పుడు దేశవ్యాప్తంగా 12 మంది అరెస్టు అయ్యారు అంటే అర్థం చేసుకోవచ్చు. గత ఏడాది విజయనగరం, కడప, కర్నూలు, నెల్లూరు,, ఇప్పుడు విజయవాడ.. ఇలా చూసుకుంటే ఏపీలో కూడా మతోన్మాద శక్తులు ప్రవేశించాయి. ఉగ్రవాద విస్తరణకు ప్రయత్నిస్తున్నాయి. మారుమూల గ్రామాల నుంచి గల్ఫ్ దేశాలు వెళ్లే యువతను టార్గెట్ చేసుకుని.. వారి అవసరాలను గుర్తించి ఈ మతోన్మాద శక్తులు వారిని ఆకర్షిస్తున్నాయి. వారిని తక్కువగా చూస్తే మాత్రం భవిష్యత్తులో మిగతా రాష్ట్రాల మాదిరిగా ఉగ్రవాద జాడలతో ఏపీకి ఇబ్బందికరమే.

# పెట్రో కష్టాలు తీరినట్టే

న్యూఢిల్లీ, మార్చి 27, ఇరాన్, అమెరికా యుద్ధం కారణంగా ఇరాన్ హర్మ్యూజ్ జలసంధిని మూసివేసింది. వాటర్మైన్స్ అమర్చింది. దీంతో 25 రోజులుగా హర్మ్యూజ్ వద్ద వందల చమురు, సురుకు రవాణా నౌకలు నిలిచిపోయాయి. అయితే భారత ప్రభుత్వం ఇరాన్‌తో జరిపిన చర్చలతో భారత నౌకలు హర్మ్యూజ్ దాటుతున్నాయి. ఇప్పటికే 8 నౌకలు భారత్‌కు చేరుకున్నాయి. తాజాగా ఇరాన్ అమెరికా, ఇజ్రాయెల్ నౌకలు మినహా అన్నింటికీ అనుమతి ఇచ్చింది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, భారత్‌తో పాటు చైనా, రష్యా, ఇరాక్, పాకిస్తాన్‌లా ఉన్న మిత్ర దేశాల నౌకలు హర్మ్యూజ్ జలాంతర్గతాన్ని దాటుతూ ప్రయాణించేందుకు అనుమతి ఇస్తామని ప్రకటించారు. ముంబైలోని ఇరాన్ కాన్సులేట్ ఈమేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు. హర్మ్యూజ్‌లో చిక్కుకున్న భారత నౌకలు, ముఖ్యంగా ఐదు గ్యాస్ ట్యాంకర్లు రెండు మూడు రోజుల్ల భారత్‌కు చేరుకోనున్నాయి. ఇది భారత వాణిజ్యానికి ఊతం ఇవ్వనున్నాయి. గ్యాస్ కొరత తీరనుంది. ఇరాన్‌తో యుద్ధం చేస్తున్న దేశాల నౌకలకు మాత్రం అనుమతి ఇవ్వమని స్పష్టం చేసింది. హర్మ్యూజ్ డ్రాక్‌లో ప్రయాణించే నౌకలపై ఫీజు వసూలు చేసే చట్టాన్ని ఇరాన్ పార్లమెంట్ ఆమోదించే దశలో ఉంది. బదులుగా భద్రతా సంరక్షణ అందిస్తామని అధికారిక ఫార్స్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. బ్లూమ్బెర్గ్ ఈ అంశాన్ని హైలైట్ చేసింది. ఫీజు వసూలు చేస్తే ఆయిల్, గ్యాస్ ధరలు పెరిగే అవకాశం ఉంది. ఇరాన్ ఆర్థిక అవసరాల కోసం ఫీజు ఆలోచన చేస్తోంది. అయితే అంతర్జాతీయ చట్టాలు మాత్రం దీనిని అంగీకరించవుఅనుమతి మధ్యప్రాచ్య ఉద్రిక్తతల మధ్య శాంతి సంకేతంగా కనిపిస్తుంది. భారత్‌లాంటి దేశాలకు ప్రయోజనం చేకూరినా, టోల్ విధానం గ్లోబల్ షిప్పింగ్ ఖర్చులను పెంచే అవకాశం ఉంది. ఇది ఇరాన్ ఆర్థిక బలోపేతానికి దోహదపడుతుంది.

తగ్గిన పెట్రోలు, డీజిల్ ధరలు

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఇంధన సంక్షోభం, పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో భారత ప్రభుత్వం వాహనదారులకు భారీ ఊరటనిచ్చే వార్తను ప్రకటించింది. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని భారీగా తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం ప్రకారం, పెట్రోల్‌పై లీటరుకు రూ. 10 ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించారు. దీనితో పెట్రోల్‌పై గతంలో ఉన్న రూ. 13 సుంకం ఇప్పుడు రూ. 3కి చేరింది. అలాగే, డీజిల్‌పై గతంలో ఉన్న రూ. 10 ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేస్తూ, దానిని సున్నాకు తగ్గించారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని సమాచారం. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన సరఫరాలో అంతరాయం ఏర్పడింది. ముఖ్యంగా ప్రపంచ ముడిచమురు సరఫరాలో ఐదో వంతు వాటా కలిగిన స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్‌పై ఇరాన్ ఆంక్షలు విధించడంతో ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకాయి. ఈ యుద్ధానికి ముందు భారత్ తన చమురు అవసరాల్లో 12 నుంచి 15 శాతం వరకు ఈ మార్గం ద్వారానే దిగుమతి చేసుకునేది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగుతున్నప్పటికీ, దేశీయంగా సామాన్యులపై ఆ భారం పడకుండా ఉండాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఎక్సైజ్ సుంకం తగ్గింపు వల్ల నిత్యావసర వస్తువుల రవాణా ఖర్చులు తగ్గి, ద్రవ్యోల్బణం నియంత్రణలోకి వచ్చే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు.

# ఎల్లారెడ్డిపేటలో కేటీఆర్ పర్యటన



రాజన్న సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం నాడు ఎల్లారెడ్డిపేట మండలం లో పర్యటించారు. రాచర్ల గొల్లపల్లిలోని హనుమాన్ ఆలయం మూడు గుళ్లలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఉచిత హామీలతో తడిసి ముద్దవుతున్న ఓటర్లు

చెన్నై, మార్చి 27, (న్యూస్ పల్స్) ఎన్నికల వేళ ఓటర్లను ప్రసంగం చేసుకునేందుకు రాజకీయ పార్టీలు అనేక తాయిలాలు ప్రకటిస్తూ ఉంటాయి.. అందులోనూ ఉచిత పథకాలకు పుట్టినిల్లు లాంటి తమిళనాడు ఎన్నికలంటే ఉచితాల జోరు మామూలుగా ఉండదు. ఇప్పటికే పదుల సంఖ్యలో ఉచిత పథకాలను అక్కడి ప్రభుత్వాలు గతంలో అమలు చేసే ప్రస్తుత ప్రభుత్వం కూడా అమలు చేస్తూ ఉంది. 2026 అసెంబ్లీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల కావడంతో రాజకీయ పార్టీలు పొత్తుల ఏర్పాటు అంశం పూర్తి కాగానే ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత వరాల జల్లులు కురిపిస్తున్నాయి.. అందులో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న అన్నాడిఎంకె బీజేపీతో కలిసి కూటమిగా ఏర్పాటై ఎలాగైనా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని గట్టిగా ప్రయత్నాలు చేస్తోంది. దీంతో ఓటర్లను ఆకట్టుకునేందుకు ఉచిత పథకాలను ప్రకటిస్తోంది. ఇప్పటికే అన్నాడీఎంకే చీఫ్ ఎడపాడి పళని స్వామి డీఎంకే అమలు చేస్తున్న పలు పథకాలకు కొనసాగింపుగా హామీలను ప్రకటించారు. డిఎంకె ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తుండగా.. అన్నా డీఎంకే అధికారంలోకి వస్తే పురుషులకు కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. డీఎంకె ప్రభుత్వం 1200 వృద్ధులకు ఇస్తున్న పెన్షన్ రెండు వేలకు పెంచుతామని అన్నా డిఎంకె హామీ ఇచ్చింది. వేయి రూపాయలుగా ఉన్న మహిళలకు ఇచ్చే ఆర్థిక సహాయాన్ని 2000 చేస్తామని మేనిఫెస్టోలో చేర్చింది. అలాగే.. ఇంటింటికి రూ.10వేలు ఇస్తామని పేర్కొంది. తాజాగా అన్నాడీఎంకే మ్యానిఫెస్టోలో మరికొన్ని ఉచితాలను ప్రకటించింది. రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికీ రిఫ్రిజిరేటర్ ఉచితంగా అందిస్తామని అన్నా డీఎంకే చీఫ్ పళనిస్వామి చెప్పారు. మహిళలు స్కూటీ కొనుగోలు కోసం 25 వేలు సాయం అందిస్తామని చెప్పారు. సొంతిల్లు లేని పేదలకు అమ్మ ఇంటి నిర్మించి ఇవ్వడం కూడా అన్నా డీఎంకే మ్యానిఫెస్టోలో ఉంది. ఉచిత రేషన్ బియ్యంతో పాటు, కిలో నూనె, కిలో కందిపప్పు ఉచితంగా ఇవ్వనున్నట్లు చెప్పారు. అయితే అన్నా డీఎంకే మానిఫెస్టో ఇంతటితో పూర్తి కాలేదట.. మరిన్ని ఉచితాలను త్వరలోనే ప్రకటించనున్నట్లు అన్నా డీఎంకే ముఖ్యనేతలు చెబుతున్నారు. ఇంకా డీఎంకే పూర్తి స్థాయి మానిఫెస్టో ప్రకటించలేదు.. విజయ్ స్థాపించిన టీవీకే పార్టీ మేనిఫెస్టో కూడా రావాల్సి ఉంది. ఇవన్నీ వచ్చాక అందులో ఎలాంటి ఉచితాలు ఉంటాయి.. ఆ ఉచితలను చూసి అన్నాడీఎంకే ఇంకా ఎలాంటి యాడ్ ఆన్ పథకాలను ప్రకటిస్తుందో చూడాల్సి ఉంద



## సింహాచలం ఆలయ సెక్యూరిటీ గార్డుపై కత్తితో దాడి

విశాఖపట్నం విశాఖ సింహాచలం దేవస్థానం సెక్యూరిటీ గార్డుపై గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో దాడి చేసారు. సింహాద్రి అప్పన్న అనుబంధ దేవాలయం కొండ దిగువన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద గురువారం రాత్రి ఘటన జరిగింది. గార్డు లక్ష్మణరావు విధులు నిమిత్తం వెళ్తుండగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు కత్తితో ముఖం మీద తల పైన దాడికి దిగారు. దాంతో లక్ష్మణరావు అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. తల, ముఖం పై కత్తితో దాడి చేయడంతో సుమారుగా 30కుట్లు పడ్డాయని వైద్యులు వెల్లడించారు. దాడికి కారణం తెలియరాలేదు.

## గిరిజననేతలపై ఎమ్మెల్యే బూతుపురాణం

శ్రీకాకుళం ఏం చేయాలో నాకు తెలుసు.. నేను ఏంచేయాలో నువ్వు నాకు చెప్తావా అంటూ గిరిజనులపై ఇచ్చాపురం టీడీపీ ఎమ్మెల్యే బెందాళం అశోక్ బూతులు లంఘించుకున్నారు. గిరిజననేతలు తమ సమస్యలు చెప్పుకునేందుకు టీడీపీ ఎమ్మెల్యే అశోక్ను కలిసారు. అసెంబ్లీలో ఆదివాసీల సమస్యలపై మాట్లాడాలని ఎమ్మెల్యేను కోరారు. బుర్ర ఉండే మాట్లాడుతున్నారా? ఆఫ్ నాలెడ్జ్ పీపుల్ నా దగ్గరకు ఎందుకు వచ్చారు? నియోజకవర్గంలో నేను ఏం చేయాలో కూడా మీరే చెప్తారా అంటూ విరుచుకపడ్డారు. బూతులు తిట్టడంతో గిరిజననేతలు అవాక్కయ్యారు. ఏం చేయాలో నాకు తెలుసు అంటూ ఎమ్మెల్యే రెచ్చిపోయారు.



## టీడీపీ నేతల రాసలీలలు

నెల్లూరు, చిల్లకూరు మండలం టీడీపీ నాయకుల రాసలీలల వీడియోలు వైరల్ కావడం కలకలం రేపాయి. తమ్మినపట్టణం కోదండ రామస్వామి ఆలయ చైర్మన్ సతీష్ యాదవ్, బొల్లవోలు టీడీపీ నాయకుడు దువ్వూరు వినయ్ రెడ్డి దుస్తులు విప్పుతూ రెచ్చిపోతూ రాసలీలలు వైరల్ అయ్యాయి. మరో టీడీపీ నాయకుడు తూర్పు కనుపూరు చెందిన ఒబ్బాయి శివ కుమార్ (ముత్యాలమ్మ తల్లి ఆలయ బోర్డు మెంబర్) కామలీలలు బయటపడ్డాయి. సోషల్ మీడియాలో టీడీపీ నాయకుల రాసలీలల వీడియోలు వైరల్ గా మారాయి. ఓ మహిళతో గెస్ట్ హౌస్ లో అశ్లీల గానా బజానా శృతి మించింది. పవిత్ర ఆలయ చైర్మన్ పదవిలో ఉంటూ అసభ్యకర ప్రవర్తన అంటూ నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు.

# రేవంత్ మార్క్ పాలిటిక్స్



హైదరాబాద్, మార్చి 27, తెలంగాణ గడ్డపై పాలనతో బిజీగా ఉండే సీఎం రేవంత్ రెడ్డి హస్తినలో అడుగుపెట్టగానే రూటు మారుస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పేందుకు ఆయన ఎంచుకున్న సరికొత్త ఆయుధం.. 'డీలిమిటేషన్' (నియోజకవర్గాల పునర్విభజన). దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలే పరమావధిగా ఆయన వినిపిస్తున్న నినాదం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. నియోజకవర్గాల పునర్విభజన జరిగితే జనాభా ప్రాతిపదికన సీట్ల సంఖ్య పెరుగుతుంది. ఇక్కడే రేవంత్ రెడ్డి ఒక బలమైన పాయింట్‌ను తెరపైకి తెచ్చారు. దక్షిణాది రాష్ట్రాలు దశాబ్దాలుగా కేంద్రం చెప్పినట్లు కుటుంబ నియంత్రణను పాటించి జనాభాను అదుపు చేశాయి. కానీ, ఇప్పుడు జనాభా పెరిగిన ఉత్తరాది రాష్ట్రాలకే (యూపీ, బీహార్ వంటివి) ఎక్కువ ఎంపీ సీట్లు కేటాయిస్తే, అది క్రమశిక్షణ పాటించిన దక్షిణాదికి అన్యాయం చేసినట్లే అవుతుంది. "అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు శిక్ష.. జనాభా పెంచిన వారికి బహుమతా?" అన్న రేవంత్ ప్రశ్న ఇప్పుడు దక్షిణ భారతాన్ని ఆలోచింపజేస్తోంది. రేవంత్ రెడ్డి తీస్తున్న ఈ 'సౌత్ సెంటిమెంట్' కాంగ్రెస్ అధిష్టానాన్ని ఇరకాటంలో పడేస్తోంది. నార్త్ వర్సెస్ సౌత్ గా పరిస్థితి మారుతోంది. రేవంత్ వ్యాఖ్యలను గట్టిగా సమర్థిస్తే.. ఉత్తరాది రాష్ట్రాల్లోని ఓటర్లు తమను కించపరుస్తున్నారని భావించే ప్రమాదం ఉంది. ముఖ్యంగా రాహుల్ గాంధీ ఉత్తరాదిన పార్టీని బలోపేతం చేయాలని చూస్తున్న తరుణంలో ఈ ప్రాంతీయ భేదాలు పార్టీ జాతీయ ప్రతిష్టకు విఘాతం కలిగించవచ్చు. అందుకే రేవంత్ దూకుడుపై అధిష్టానం ఇప్పటివరకు ఎటువంటి అధికారిక ముద్ర వేయకుండా ఆచితూచి అడుగులు వేస్తోంది. గతంలో కేసీఆర్ కూడా జాతీయ రాజకీయాల కోసం 'బీఆర్ఎస్' పెట్టి చేతులు కాల్చుకున్నారని విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. అయితే రేవంత్ వ్యూహం భిన్నంగా ఉంది. ఆయన కేవలం పార్టీ లైన్ కాకుండా ప్రాంతీయ ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారు. దక్షిణాది ఎంపీల సంఖ్య తగ్గితే భవిష్యత్తులో కేంద్రం నుంచి వచ్చే నిధులు, రాజకీయ ప్రాతినిధ్యం కూడా తగ్గిపోతాయని ఆయన హెచ్చరిస్తున్నారు. కేసీఆర్ మాదిరిగా ఉత్తరాదిలో పార్టీని విస్తరించడం కంటే, దక్షిణాది నేతలను ఏకం చేసి కేంద్రంపై ఒత్తిడి తేవడమే రేవంత్ అసలు ప్లాన్ అని అర్థమవుతోంది. ఉత్తరాదిన తిరుగులేని బలం ఉన్న బీజేపీకి, రేవంత్ లేవనెత్తిన ఈ అంశం పెద్ద తలనొప్పిగా మారే అవకాశం ఉంది. ఒకవేళ దక్షిణాది రాష్ట్రాలు నిజంగానే ఏకతాటిపైకి వస్తే, అది బీజేపీకి దక్షిణాదిన అడ్డుగోడగా మారుతుంది. అయితే, ఇదే సమయంలో రేవంత్ వ్యాఖ్యలను బీజేపీ తమకు అనుకూలంగా మలుచుకుని "కాంగ్రెస్ దేశాన్ని విభజిస్తోంది" అనే ప్రచారాన్ని నార్త్ ఇండియాలో మొదలుపెట్టే ఛాన్స్ కూడా ఉంది. రేవంత్ రెడ్డి ఎంచుకున్న ఈ 'దక్షిణ సెంటిమెంట్' రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. ఇది కేవలం సీట్ల పెంపు అంశమే కాదు.. భవిష్యత్తు భారత రాజకీయాల గమనాన్ని మార్చే కీలక పరిణామం. రేవంత్ రెడ్డి ఈ పోరాటంలో దక్షిణాది రాష్ట్రాలను ఏకం చేయగలరా? లేదా జాతీయ రాజకీయాల ఒత్తిడిలో తన స్వరాన్ని తగ్గించుకుంటారా? అనేది కాలమే నిర్ణయించాలి.

# బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోటీ ప్రచారం

హైదరాబాద్, మార్చి 27,తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగే అవకాశం లేదు. అయినా పొత్తుల ఊహాగానాలు మాత్రం ఊపందుకున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నాయంటూ కొంతకాలంగా గుసగుసలు జోరందుకున్నాయి. ఇందుకు కొంతమంది నేతల వ్యాఖ్యలు కూడా కారణం. అయితే పొత్తుపై అటు బీజేపీ కానీ, ఇటు బీఆర్ఎస్ కానీ అధికారికంగా ఎలాంటి ప్రకటనలూ చేయట్లేదు. నేతల మాటలతో ఇలాంటి ఊహాగానాలు మాత్రం రోజురోజుకూ బంధంపై బలపుడుతున్నాయి.2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత జరిగిన లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. అనంతరం జరిగిన మున్సిపల్, లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్, కాంగ్రెస్ పై పైచేయి సాధించలేకపోయింది. దీంతో కాంగ్రెస్ ను ఎదుర్కోవాలంటే బీజేపీతో కలిసి పోటీ చేస్తే బాగుంటుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. అయితే ఇప్పటివరకూ బీఆర్ఎస్ నుంచి అధికారికంగా ఎలాంటి సంకేతాలూ లేవు.మరోవైపు బీజేపీలో కూడా కొంతమంది నేతలు బీఆర్ఎస్ తో పొత్తుపై కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ఈ తరహా కామెంట్స్ చేశారు. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు కానీ, శాశ్వత శత్రువులు ఉండరన్నారు. గతంలో టీడీపీతో పొత్తు పెట్టుకుని, విడిపోయి, మళ్ళీ కలిసిన ఉదాహరణలను ఆయన గుర్తు చేస్తున్నారు. "నడవడానికి ఒక కాలు ఇబ్బందిగా ఉన్నప్పుడు మరో కాలు సాయం తీసుకోవడంలో తప్పులేదు" అనే సిద్ధాంతాన్ని ఆయన తెరపైకి తెచ్చారు. బీఆర్ఎస్ తో కలిస్తే తెలంగాణలో అధికారంలోకి రావడం సులభం అవుతుందనేది ఈ వర్గం ఆలోచన.అయితే బీజేపీలోనే బీఆర్ఎస్ తో పొత్తును వ్యతిరేకించే వాళ్లు కూడా ఉన్నారు. పాయల్ శంకర్ వంటి నేతలు ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. బీఆర్ఎస్ ను ఒక చచ్చిన శవంతో పోలుస్తూ, ఆ పార్టీ మళ్ళీ కోలుకునే అవకాశం లేదంటున్నారు. అటువంటి పార్టీతో పొత్తు అవసరం లేదని వారు ఖరాకండిగా చెబుతున్నారు.అధికార కాంగ్రెస్ పార్టీ మాత్రం బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని చాలాకాలంగా విమర్శిస్తోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్ పైన బీజేపీ ఎమ్మెల్యే పిటిషన్ వేయడం, ఢిల్లీ లిక్కర్ స్కాంలో కవితకు క్లీన్ చీట్ ఇవ్వడం లాంటి వాటిని కాంగ్రెస్ ఇందుకు ఉదాహరణలుగా చెప్తోంది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి కూడా వచ్చే ఎన్నికల్లో ఆ రెండూ జట్టుకట్టి వచ్చినా కూడా ఓడిస్తానని ప్రకటించారు. అంతేకాదు.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓడించేందుకు ఆ రెండూ తప్పకుండా కలుస్తాయని హస్తం నేతలు గట్టిగా భావిస్తున్నారు.మరోవైపు బీజేపీలోని కొంతమంది కీలక నేతలు, బీఆర్ఎస్ తో పొత్తుకు అనుకూలంగా ఉన్నారని సమాచారం. బీఆర్ఎస్ కోసమే బీజేపీని ఎదగకుండా అడ్డుకుంటున్నారని కమలం పార్టీలోనే కొంతమంది నేతలు అధిష్టానానికి ఫిర్యాదులు సైతం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్ తో పొత్తుకు బీజేపీ ఏ మేరకు ఒప్పుకుంటుందనేది ఆసక్తికరం.కానీ రాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. అవసరాలకోసం ఎవరైనా, ఎప్పుడైనా, ఎవరితోనైనా కలిసే అవకాశం ఉంటుంది. కాబట్టి బీజేపీ ? బీఆర్ఎస్ కలవచ్చు.. కలవకపోవచ్చు. ఇవన్నీ ఎన్నికల లెక్కలు, సమీకరణాలపై ఆధారపడి ఉంటుంది. అయితే ఇప్పటికిప్పుడు ఎన్నికలు లేవు కాబట్టి ఈ పొత్తుపై ఇప్పుడే అంచనాకు రాలేం. ముున్ముందు ఏం జరుగుతుందో వేచి చూడాలి.

# పెట్రోల్ కష్టాలకు కారణం ఎవరు?

హైదరాబాద్, మార్చి 27, హైదరాబాద్ నగరంలో గత కొన్ని రోజులుగా ఇంధన సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడటం సామాన్య వాహనదారులను ఇబ్బంది పెడుతోంది. రాష్ట్రంలోనూ, దేశంలోనూ తగినంత ఇంధన నిల్వలు ఉన్నాయని అటు కేంద్ర పెట్రోలియం శాఖ, ఇటు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ చెబుతున్నప్పటికీ, బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమివ్వడం గందరగోళానికి దారితీస్తోంది. ప్రభుత్వ లెక్కల్లో నిల్వలు పుష్కలంగా ఉన్నా, అవి వినియోగదారుడి వాహనం దాకా చేరకపోవడమే అసలు సమస్యగా మారింది.ఉన్నప్పటికీ బంకులకు చేరకపోవడానికి ప్రధాన కారణం 'సప్లై చైన్' లేదా రవాణా వ్యవస్థలో తలెత్తిన లోపాలేనని తెలుస్తోంది. చమురు కంపెనీల డిపోల నుండి బంకులకు ఇంధనాన్ని చేరవేసే ట్యాంకర్ల లభ్యత తగ్గడం లేదా రవాణా కాంట్రాక్టర్ల మధ్య తలెత్తిన సమన్వయ లోపం వల్ల సకాలంలో లోడింగ్ జరగడం లేదని చెబుతున్నారు. అయితే ముందుగానే డబ్బులు చెల్లించాలని మార్చిన నిబంధనల వల్ల కూడా.. పెట్రోల్ బంకులకు తగినంత ఇంధనం అందడం లేదనిచెబుతున్నారు. కొరత ఉందన్న చిన్నపాటి వదంతులు సోషల్ మీడియాలో వ్యాపించగానే, వాహనదారులు తమ అవసరానికి మించి ఇంధనాన్ని నింపుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. సాధారణంగా రోజూ 5 వేల లీటర్లు అమ్ముడయ్యే బంకులో, ఒకేసారి 15 వేల లీటర్ల డిమాండ్ రావడం వల్ల నిల్వలు త్వరగా అయిపోతున్నాయి. ఇదే క్రమంలో కొంతమంది బంకు నిర్వాహకులు ధరలు పెరుగుతాయన్న ఆశతో లేదా ముందస్తు జాగ్రత్తగా స్టాక్ ఉన్నా లేదని చెబుతూ కృత్రిమ కొరత సృష్టిస్తున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి.నిల్వలు ఉన్నాయని ప్రకటనలు ఇవ్వడానికే పరిమితమైన ప్రభుత్వ యంత్రాంగం, క్షేత్రస్థాయిలో తనిఖీలను విస్మరించిందన్న విమర్శలు వస్తున్నాయి. పౌరసరఫరాల శాఖ అధికారులు బంకుల్లోని నిల్వలను తనిఖీ చేసి, స్టాక్ ఉండి కూడా అమ్మని వారిపై చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు. డిపోల వద్ద ట్యాంకర్ల క్లియరెన్స్‌ను వేగవంతం చేసేలా చమురు కంపెనీలతో సమన్వయం చేసుకోవడంలో విఫలమవ్వడం వల్లే ఈ అనిశ్చితి కొనసాగుతోంది. ప్రస్తుత సంక్షోభం తొలగాలంటే కేవలం ప్రకటనలు సరిపోవు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలను రంగంలోకి దింపి, ప్రతి బంకులో ఉన్న నిల్వలపై పారదర్శకత తీసుకురావాలి. ట్యాంకర్ల రవాణాను యుద్ధ ప్రాతిపదికన క్రమబద్ధీకరించి, రాత్రిపూట కూడా లోడింగ్ జరిగేలా చూడాలి. ప్రజల్లో ధైర్యం నింపేలా ప్రతి బంకు వద్ద అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను డిజిటల్ బోర్డుల ద్వారా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

# ఇప్ప పువ్వు ఎక్కడ దొరుకుంది? ఎలా సేకరిస్తారు..?

హైదరాబాద్, మార్చి 27, తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు వాడివేడిగా సాగుతున్న పీక్ టైమ్‌లో ఇప్ప పువ్వు ప్రస్తావన, సభలో రేపిన దుమారం తెలంగాణ రాజకీయాలను షేక్ చేసింది. అధికార ప్రతిపక్షాల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు, క్షమాపణల డిమాండ్‌లతో నిండు సభలో ఇప్ప చేసిన రాద్ధాంతం అంతా ఇంతా కాదు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్ప పువ్వు ప్రత్యేకత చాలా మందికి తెలియదు. ఇప్ప సారా పేరు వినే ఉంటారు, కొంతమంది ఇప్ప సారా రుచిని ఆస్వాదించి ఉంటారు. కానీ ఇప్ప పువ్వు అంటే కేవలం సారా మాత్రమే కాదు. ఇప్ప పువ్వు అంటే తెలంగాణ గిరిజనుల జీవనాధారం, ఆకలితో కడుపు మాడ్చుకునే అడవి బిడ్డలకు ప్రకృతి ప్రసాదించిన అమృతాహారం.తెలంగాణలోని ములుగు, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లోని గిరిజన తండాలు, దట్టమైన అటవీ ప్రాంతాల్లో ఇప్ప పువ్వు విరివిగా దొరుకుతుంది. ముఖ్యంగా ఉట్నూరు ఏజెన్సీలో ఇప్ప పువ్వుకు ఉండే క్రేజే వేరు. వేసవి కాలంలో ఇప్ప చెట్ల నుంచి ఇప్ప పువ్వులు రాలుతుంటాయి. అందుకే వేసవిని గిరిజనులు ఇప్ప సీజన్‌గా పిలుస్తుంటారు. ఇప్ప చెట్లు చూసేందుకు మర్రి చెట్టు మాదిరి మహా వృక్షాల్లా ఉంటాయి. ప్రతీ కొమ్మకూ ఇప్పపువ్వులు విరగబడి పూస్తుంటాయి. చెట్టు ఎక్కకుండా నేలపై రాలిన ఇప్ప పువ్వులను మాత్రమే గిరిజనులు ఏరుతుంటారు. రాత్రంతా చెట్ల నుంచి రాలిన ఇప్ప పువ్వులను ఏరేందుకు వందల మంది గిరిజనులు ,భార్య పిల్లలతో కలసి తెల్లవారుజామున 4గంటలకు నిద్రలేచిన వెంటనే ఖాళీ కడుపుతో అడవి లోపలికి వెళతారు. సుమారు 8 నుంచి 10 కిలోమీటర్లు అడవిలోకి వెళితే తప్ప ఇప్ప చెట్లు కనిపించవు. అలా చెట్ల కింద రాలిన పువ్వులను ఏరుకుని , తిరిగి మధ్యాహ్నం 2గంటల సమయానికి ఇంటికి చేరుకున్న తరువాత మాత్రమే భోజనం చేస్తారు. అలా నెలలో 20రోజులపాటు ఇప్ప దొరికితేనే ఆరోజు గిరిజన బిడ్డల కడుపునిండేది.

కిలో ఇప్ప పువ్వు ధర ఎంతంటే..?

ఇప్ప పువ్వును సేకరించిన తరువాత నాలుగు నుంచి ఐదు రోజులపాటు ఎండబెట్టి, ఎండు ద్రాక్ష రంగులోకి మారిన తరువాత బస్తాలలో తొక్కి పెట్టి నిల్వ ఉంచుతారు. అలా ఎండబెట్టిన పువ్వు సంవత్సరంపాటు నిల్వ ఉంటుంది. అడవిలో నిర్వహించే సంతల్లో ఒక్క కిలో ఇప్ప పువ్వు 40 నుంచి 50 రూపాయలకు అమ్ముతుంటారు గిరిజనులు. క్వింటా ఇప్ప పువ్వు 5 నుంచి 6వేల రూపాయలకుపైగా ధర పలుకుతుంది.

ఇప్ప పువ్వు ప్రయోజనాలు ఏంటి?

ఇప్ప పువ్వుతో అనేక ఆరోగ్య ప్రయోజనాలుంటాయంటున్నారు ఆయుర్వేద నిపుణులు. వివిధ ఆయుర్వేద మందుల తయారీలోనూ ఇప్ప పువ్వును ఎక్కువగా వినియోగిస్తుంటారు. ఇప్ప పువ్వు రసం తీసుకోవడం వల్ల కడుపులో అల్సర్, గ్యాస్, అజీర్ణం వంటి సమస్యలు తొలిగిపోతాయి. ఇప్ప పువ్వును నీటిలో మరిగించి, ఆ నీటిని నోటిలో పుక్కిలి పట్టడం వల్ల నోటి పూత తగ్గుతుంది. ఇప్ప పువ్వు ఆయిల్ కీళ్ల నొప్పికి అద్భుతంగా పనిచేస్తుంది. పాలతో కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి మంచి పోషకాలు అందుతాయి. ఇప్ప పువ్వు రసంతో చర్మంపై దద్దుర్లు, దురద తగ్గుతాయి. ఇప్ప పువ్వుతో చేసే లడ్డూ, కుడుములతోపాటు వివిధ రకాల స్వీట్స్, గిరిజన వంటలు రుచిలో అద్భుతంగా ఉండటమే కాదు ఆరోగ్యానికి ఓ వరం.

ఇప్ప సారా తయారీ విధానం, ఆరోగ్యంపై ప్రభావం

అటవీ ప్రాంతాల్లో నిత్యం ఇప్పసారా కాయడం గిరిజన గ్రామాల్లో సర్వసాధారణం. వారం వారం నిర్వహించే గిరిజన సంతల్లో ఇప్ప సారాకు ఉండే ప్రత్యేకతే వేరు. మహానగరాలు, పట్టణాలతోపాటు దూర ప్రాంతాలను నుంచి సైతం ఇప్పసారా తాగేందుకు గిరిజన గ్రామాలకు క్యూ కడుతుంటారు. అంతలా ప్రత్యేకమైన ఇప్పసారా తయారీ విధానం వినూత్నంగా ఉంటుంది. ఎండబెట్టిన ఇప్ప పువ్వులను కడిగి రెండు లేదా మూడు రోజుల పాటు ఓ పాత్రలో నానబెడతారు. ఏ మాత్రం కదలకుండా ఇప్ప నీటిని పులయబెట్టిన తరువాత , ఓ పెద్ద పాత్రలో ఉంచి కట్టెల పొయ్యిపై కుండపైన కుండ పెడతారు. పులయబెట్టిన ఇప్పపువ్వు నీటి ఉంచిన పాత్ర కింద మంటపెడుతూ, ఆ పాత్రపైన మరో ఖాళీ కుండకు మధ్యలో సారా బయటకు వెళ్లేలా పైపు అమరుస్తారు. మట్టిపాత్రపైన మరో నీటి కుండను పెట్టి మంటపెడతారు. పులియబెట్టిన ఇప్ప పువ్వునీరు ఆవిరిగా మారి మధ్య కుండకు ఏర్పాటు చేసిన పైపు ద్వారా బయటకు వస్తుంది. అలా వచ్చే ఇప్పసారాను ఫైనల్ గా మరో పాత్రలోకి సేకరిస్తారు. ఇలా సేకరించిన ఇప్పసారా రుచి అద్భుతంగా ఉంటుంది. ఆరోగ్యంపై ఇప్పసారా చెడు ప్రభావం చూపనప్పటికీ, సారా సేవించడం ఆరోగ్యానికి మంచిది కాదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. కానీ ఇక్కడ ఇప్ప సారా తాగడకుండా గిరిజనులే ఉండలేరు. ఇప్పసారా అంటే వీరి సంస్కృతిలో భాగం.

## బాలాజీ గ్యాస్ కంపెనీ వద్ద వినియోగదారుల ఆందోళన

తాడేపల్లి బాలాజీ గ్యాస్ కంపెనీ వద్ద వినియోగదారులు ఆందోళనకు దిగారు. మహిళలు డెలివరీ ఆటోలను కంపెనీ నుంచి బైటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. 20 రోజుల క్రితం బుక్ చేసుకొని ఓటిపి లు వచ్చినా... ఇంతవరకు గ్యాస్ సిలిండర్ లు డెలివరీ చేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిలిండర్ కోసం కంపెనీ కి వస్తే...ఇక్కడికి వచ్చిన వారిని వదిలేసి...బైటకు ఎలా సిలిండర్ లు పంపిస్తారని కంపెనీ ప్రతినిధులను నిలదీసారు. బైట డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు ను రూ.2 వేల నుండి రూ.3 వేల వరకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు.

# టర్మ్ ఇన్సూరెన్స్ తో రికార్డ్ క్రియేట్ చేస్తారా...

హైదరాబాద్, మార్చి 27, తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్‌లో అత్యంత ఆకర్షణీయమైన ప్రకటన "ఇందిరమ్మ ఫ్యామిలీ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్". డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బడ్జెట్ ప్రసంగం ప్రకారం, 2026 జూన్ 2 నుంచి రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా కల్పిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. పేదలు, మధ్యతరగతి, ధనికులు అనే తేడా లేకుండా అందరికీ ఈ పథకం వర్తిస్తుందనడం వల్ల ఈ హామీ సాధారణ సంక్షేమ పథకాన్ని మించిన రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ పథకం కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఒక్కసారిగా ఆర్థికంగా కుంగిపోకుండా రక్షించే సోషల్ సెక్యూరిటీ స్కీం అనొచ్చు.ఉపముఖ్యమంత్రి బడ్జెట్ ప్రసంగంలో చెప్పినట్టు తెలంగాణ యే దేశంలో మొదటిదా అంటే కాదని చెప్పొచ్చు. ఎందుకంటే నాగాలాండ్ ఇప్పటికే పేరుతో 2024 ఆగస్టు 15న ఒక రాష్ట్రవ్యాప్త కుటుంబ–ఆధారిత బీమా మోడల్‌ను ప్రారంభించింది. ఆ పథకంలో కుటుంబ పోషకుడు మరణించినప్పుడు రూ.2 లక్షల జీవిత బీమా కల్పించింది. అయితే లబ్దిదారుల సంఖ్యాపరంగా చూస్తే కేవలం 2.5 లక్షల కుంటుంబాలు మాత్రమే అంటే తెలంగాణ లబ్దిదారుల్లో అవి కేవలం 2.1 శాతం మాత్రమే.. అందువల్ల తెలంగాణ మొట్టమొదటి రాష్ట్రం కాదు కానీ కోటీ పదిహేను లక్షల కుటుంబాలు లక్ష్యంగా ఇంత పెద్ద స్థాయి పథకం మాత్రమే తెలంగాణ మాత్రమే అని చెప్పొచ్చు.ఇప్పటికే కేంద్రం అమలు చేస్తున్న ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనతో పోల్చితే... ఖఓఏఏఃజ వ్యక్తిగత జీవిత బీమా పథకం. దానిలో ఏదేని కారణంతో బీమా పొందిన వ్యక్తి మరణిస్తే రూ.2 లక్షల కవరేజ్ ఉంటుంది. అందులో చేరేందుకు 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్సు వారై ఉండాలి. ఈ పథకం బ్యాంక్ లేదా పోస్టాఫీస్ ఖాతా ద్వారా, ప్రతి సంవత్సరం రూ.436 ప్రీమియం మన బ్యాంకు ఖాతా నుంచి ఆటో–డెబిట్ అవుతోంది. అంటే ఇది అందరికీ అందే సార్వత్రిక పథకం కాదు; వ్యక్తిగతంగా నమోదు చేసుకుని పథకంలో చేరితేనే వర్తిస్తుంది. తెలంగాణ ప్రకటించిన పథకం మాత్రం మరింత విస్తృతమైంది. ఇది కుటుంబం ఒక యూనిట్‌గా, రూ.5 లక్షలు బీమా కవరేజీ వర్తిస్తుంది. పైగా ప్రభుత్వం దీన్ని సంక్షేమ హామీగా ప్రకటిస్తోంది, ప్రీమియం కూడా ప్రభుత్వమే చెల్లిస్తుంది. ఈ తేడా చిన్నది కాదు ఒకరకంగా చెప్పాలంటే ప్రజాసంక్షేమ విధానంలో చాలా పెద్ద ముందడుగు. "ఇందిరమ్మ ఫ్యామిలీ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్"కు సంబంధించిన పూర్తి విధి విధానాలింకా రూపొందించలేదు. కేంద్ర పథకం ఖఓఏఏఃజతో తెలంగాణ స్కీమ్‌ను కలపగలరా అనే ఆలోచనపై ఇప్పటికెలాంటి స్పష్టతా లేదు. అయితే రాష్ట్ర ప్రభుత్వం పలు వెసులుబాట్లు పరిశీలించొచ్చు. ఒకటి, రాష్ట్రమే సొంతంగా ఒక గ్రూప్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం నడపడం. రెండోది, ఖఓఏఏఃజని ఆసరా చేసుకుని దానికి రాష్ట్రం టాప్–అప్ కవరేజ్ ఇవ్వడం. మూడోది, అర్హులైన వారికి ప్రీమియం రాష్ట్రం చెల్లించి, మిగిలిన వర్గాలకు వేరుగా పథకం అమలుచేయడం. కానీ ఒక సమస్య ఉంది. ఖఓఏఏఃజలో వయో పరిమితి, బ్యాంక్ ఖాతా, ఇఃనీనిబవనిబి, జీనినిబీజీశ్రీ తీవనివలిజీశ్రీ వంటి షరతులు ఉన్నాయి. తెలంగాణ బడ్జెట్ ప్రసంగంలో మాత్రం "అందరికీ" అనే మాట ఉంది. కాబట్టి రాష్ట్రంపై భారం మాత్రం భారీగానే వుండొొచ్చు.పేదల కోసం, గ్రామీణ భూమి లేని కుటుంబాల కోసం, అసంఘటిత కార్మికుల కోసం, ప్రమాద బీమా అవసరమున్న వర్గాల కోసం గతంలో ఇలాంటి పథకాలు వచ్చాయి. కానీ "ప్రతి కుటుంబానికి జీవిత బీమా" అనే స్థాయిలో, రాష్ట్రం అధికారికంగా పెద్ద ఎత్తున హామీ ఇవ్వడం మాత్రం తెలంగాణనే మొదటి రాష్ట్రం. అందుకే తెలంగాణ ప్రకటన రాజకీయంగా కూడా ప్రాధాన్యత సంతరించుకోనుంది. పైగా కేవలం పేదలకే పరిమితం కాకుండా మధ్యతరగతి, ఎగువ తరగతుల వారికీ బీమా అందించడం సంక్షేమ పథకాల అమలులో ఓ పెద్ద మలుపు.

ఐదు ప్రధాన సవాళ్లు

మొదటిది కుటుంబ నిర్వచనం– కుటుంబం అంటే ఎవరెవరు?

రెండోది కుటుంబ పోషకుడు గుర్తింపు– ఒక కుటుంబంలో ఇద్దరు సంపాదిస్తే? మహిళే ప్రధాన ఆదాయ వనరు అయితే?

మూడోది వయస్సు, రిస్క్, ప్రీమియం భారం ? వయస్సు పరిమితి లేకుండా పెద్ద ఎత్తున కవరేజ్ ఇస్తే ప్రీమియం ఖర్చు గణనీయంగా పెరగొొచ్చు.

నాలుగోది లబ్దిదారుల జాబితా ? లబ్ధిదారుల డేటాబేస్ బలంగా లేకపోతే క్లెయిమ్‌ల వద్ద వివాదాలు మొదలవుతాయి.

ఐదోది, అంతకంటే ముఖ్యమైనది క్లెయిమ్ సెటిల్‌మెంట్ వేగం. ఇప్పటికే ఇలాంటి పథకం అమలవుతున్న నాగాలాండ్‌లో ఎదురవుతున్న ప్రధాన సవాలు.మొత్తానికి పథకం విజయవంతంగా అమలైతే ఆరోగ్యశ్రీ పథకంతో రాజశేఖర్ రెడ్డికి, రైతు భీమా, రైతు బంధుతో కేసీఆర్‌కి వచ్చిన మంచి గుర్తింపు రేవంత్ రెడ్డికీ వస్తుంది. గ్రామీణ ఉపాధి హామీ పథకం లాగా తెలుగు రాష్ట్రం మరోసారి దేశానికి ఆదర్శంగా నిలవగల స్థాయి ఈ అందరికీ ఉచిత జీవిత బీమా పథకానికుంది. కాబట్టి అవరోధాలు లేకుండా అమలు చేయడంలోనే రేవంత్ సర్కార్ సత్తా నిరూపితమౌతుంది.

# ఐటి అదుపులో గోల్డ్ మ్యాన్



ఎయిర్ పోర్టులో గోల్డ్ మెన్ కొండ విజయ్ కుమార్ ను ప్రశ్నిస్తున్న అధికారులు

రంగారెడ్డి, మార్చి 27 శేరిలింగంపల్లికి చెందిన బంగారు బాబు, హోప్ ఫౌండేషన్, తెలంగాణ హాకీ చైర్మన్ కొండ విజయ్ కుమార్ ను ఢిల్లీ ఇన్కమ్ టాక్స్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. న్యూఢిల్లీలో జరుగుతున్న హాకీ ఇండియా అవార్డుల ప్రధానోత్సవానికి బయలుదేరిన కొండ విజయ్ కుమార్ ను హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టులో గురువారం రాత్రి స్థానిక ఐటీ అధికారులు అడ్డుకొని పాన్ కార్డు స్వాధీనం చేసుకున్నారు. తదనంతరం కొండ విజయ్ కుమార్ న్యూఢిల్లీ ఎయిర్ పోర్టులో దిగగానే అక్కడి ఢిల్లీ ఇన్కమ్ టాక్స్ అధికారులు నలుగురు వారిని అదుపులోకి తీసుకొని ఎయిర్ పోర్టు లోనే విచారణ ప్రారంభించారు.తనఒంటిపైన ఉన్న బంగారం మొత్తాన్ని సీజ్ చేయడంతో పాటు వారి పేరుతో ఉన్న స్థిర, చర ఆస్తుల వివరాలను సేకరించే పనిలో పడ్డారు. 12 గంటల పాటు విచారించిన అధికారులు అవార్డుల ప్రధానోత్సవానికి వెళ్లడానికి అనుమతిని ఇచ్చారు. అనంతరం మళ్లీ వారిని విచారణకు హాజరు కావాల్సిందిగా సూచించినట్లు సమాచారం.

# తూర్పుగోదావరి వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో "పల్లెనిద్ర(గ్రామ, వార్డు)".

## జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందస్తు చర్యలు.

కడియపులంక తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు "పల్లెనిద్ర(గ్రామ, వార్డు)" చేసి ప్రజలతో మమేకమై వారి సమస్యలను, అక్కడి పరిస్థితులను గురించి తెలుసుకొని, నేరాల నియంత్రణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా ఉన్న గ్రామీణ/వార్డు ప్రాంత ప్రజల భద్రత, అవగాహన, పోలీసు?ప్రజల మధ్య స్నేహపూర్వక సంబంధాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, గ్రామాలు, వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ అధికారుల దృష్టికి తీసుకొని రావాలని, ఆ సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న నేరాలు , నూతన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు పూనుకుంటున్నటు వంటి వారి పట్ల కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని, దీనిలో భాగంగా డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మహిళా భద్రతా విధానాలు, సెల్ఫ్ డిఫెండింగ్ టెక్నిక్స్, సైబర్ నేరాలు, లోన్ యాప్లు, ట్రాఫిక్ నియమాలు, సోషల్ మీడియా మోసాలు, యాంటీ డ్రగ్స్, బాల్య వివాహాలు మరియు శక్తి యాప్ల డౌన్లోడ్ల గురించి అవగాహన కలిగించారు. అదేవిధంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ, ఆధారాల సేకరణలో కలిగే ప్రయోజనాలను వివరించారు. గత రాత్రి కడియం పోలీస్ స్టేషన్ పరిధిలోని కడియపులంక గ్రామం, కొవ్వూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, ఉండ్రాజవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిలకపాడు గ్రామం నందు పల్లెనిద్ర(గ్రామ, వార్డు) కార్యక్రమం నిర్వహించారు.

## గోదావరి తీరాన వెలసి దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న పవిత్ర క్షేత్రం
## భక్తి పారవశం, ఆధ్యాత్మికత, సంప్రదాయం,సంస్కృతి కలిసిన మహాసంగమం?
## భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం

చారిత్రక భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని దక్షిణ అయోధ్యగా తీర్చిదిద్దే సంకల్పంతో ప్రజాప్రభుత్వం దేవాలయ పునరాభివృద్ధి, గోదావరి పుష్కర ఘాట్లు నిర్మాణ పనులకు రూ.351 కోట్లతో శ్రీకారం చుట్టింది. శ్రీరామనవమిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిదశ భూమి పనులకు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సహచర మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు , కొండా సురేఖ ,రాజ్యసభ సభ్యులు వేం నరేంద్ర రెడ్డి , ఎంపీ బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకల్లో పాల్గోన్న మంత్రి పొన్నం



కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం ఇల్లందకుంట లో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి. అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణ వేడుక నిర్వహించారు. శ్రీ సీతారాముల వారి కళ్యాణం సందర్భంగా ఇల్లందుకుంట రామాలయంలో ప్రభుత్వం తరుపున మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టువస్త్రాలు సమర్పించారు. పొన్నం సత్తయ్య పేరు మీద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, సిపి గౌస్ ఆలం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్,ఇతర ముఖ్య నేతలు ,అధికారులు పాల్గోన్నారు. ఇల్లందుకుంట శ్రీ సీతారామస్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రమంతా సమృద్ధి వర్షాలతో పాడిపంటలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని మంత్రి వేడుకున్నారు.

## సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న కవిత దపంతులు



నిజామాబాద్ శ్రీ రఘునాథ ఆలయం (ఖిల్లా రాంమందిర్) లో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో కల్వకుంట్ల కవిత – దేవనపల్లి అనిల్ దంపతులు పల్గోన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు అందజేసారు. కవిత దంపతులకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు అర్చకులు.. అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో కవిత దంపతులు పాల్గోన్నారు.

# గురునానక్ కాలేజీ విద్యార్థి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, మార్చి 27 : ఇబ్రహీంపట్నంలోని గురునానక్ కాలేజీలో బీటెక్ సెకండియర్ చదువుతున్న కందిమల్ల సాయి తన హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. నల్లగొండ జిల్లాలోని నందిగూడెం మండలం శ్రీరంగాపురానికి చెందిన సాయి(20) గురునానక్ కాలేజీలో ఈసీఈ రెండవ ఏడాది చదువుతున్నాడు.

## పలు ఆలయాలలలో ఎంపి ఈటల శ్రీరామనవమి పూజలు



సికింద్రాబాద్.. శ్రీరామనవమిని పురస్కరించుకుని కంటోన్మెంట్ లోని పలు రామ మందిరాలలో జరిగిన శ్రీసీతారామ కళ్యాణ మహోత్సవంలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించారు. వివిధ రకాల పూలు పండ్ల అలంకరణలతో రామాలయాలు శోభాయామానంగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. శ్రీ సీతారాముల కళ్యాణాన్ని చూసేందుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు.

## సమృద్ధిగా వర్షాలు పడాలి పంటలు పండాలి: ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి మంత్రి పొన్నం ప్రభాకర్



వేములవాడ శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు వేములవాడలో అందజేత.శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు పడాలి, పంటలు పండాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. శ్రీ రామ నవమి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజి వద్ద శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. శ్రీ సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించామని తెలిపారు. శ్రీ సీతారాముల ఆశీస్సులతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలన్నారు. వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణం: ప్రభుత్వ విప్వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న శివార్చన స్టేజీ వద్ద శ్రీ సీతారాముల కల్యాణం వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆయన మాట్లాడుతూ. వేములవాడలో శ్రీ సీతారాముల కల్యాణం సంప్రదాయంగా వస్తుందని వివరించారు. కల్యాణానికి 50వేల భక్తులు వస్తారనే అంచనా మేరకు అన్ని ఏర్పాట్లు చేశామని వెల్లడించారు. పందిళ్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయించామని పేర్కొన్నారు. నూతన వేదిక వద్ద శ్రీ శివ, శ్రీ సీతారాముల కల్యాణం వేడుకలు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలు అవుతున్నాయని వివరించారు. శ్రీ సీతారాముల ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

## శ్రీ కోదండరామాలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

తిరుపతి 2026 మార్చి 27 తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా జరిగాయి.తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి ఉదయం మూలవర్లకు అభిషేకం చేశారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు ఊంజల్ మండపంలో శ్రీ సీతారామ లక్ష్మణ సమేత హనుమంతులవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేశారు.సాయంత్రం 3 నుండి 4 గంటల వరకు శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామివారి మఠం నుండి అర్చకులు నూతన వస్త్రాలను తీసుకొని విమాన ప్రదక్షిణగా వచ్చి స్వామివారి మూలవర్లకు, ఉత్సవర్లకు సమర్పించారు. ఆ తరువాత శ్రీరామ జన్మపురాణం, ఆస్థానం నిర్వహించారు.రాత్రి 7 నుండి 9 గంటల వరకు శ్రీరామచంద్రమూర్తి తన ప్రియభక్తుడైన హనుమంత వాహనాన్ని అధిష్టించి ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షిస్తారు.

# గుజరాత్ తీరానికి 'జగ్ వసంత్'.. 42 వేల టన్నుల గ్యాస్తో రాక




అహ్మదాబాద్ పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ భారత్కు మరో ఎల్పీజీ ట్యాంకర్ సురక్షితంగా చేరుకుంది. 'జగ్ వసంత్' అనే పేరు గల ఈ నౌక, 42,000 టన్నుల ద్రవీకృత పెట్రోలియం గ్యాస్ (ఒఖఉ)తో శుక్రవారం గుజరాత్లోని కాండ్లా ఓడరేవుకు వచ్చింది. హర్మూజ్ జలసంధి మూసివేత భయాల నడుమ ఈ నౌక తన ప్రయాణ మార్గంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం గమనార్హం.సోమవారం 'పైన్ గ్యాస్' అనే మరో ట్యాంకర్తో కలిసి ప్రయాణం ప్రారంభించిన 'జగ్ వసంత్'.. సంప్రదాయ మార్గానికి బదులుగా ఖేష్మ్-లారక్ ఛానెల్ ద్వారా హర్మూజ్ జలసంధిని దాటింది. ఈ మార్గంలో ప్రయాణిస్తున్నప్పుడు తమను స్పష్టంగా భారతీయ నౌకలుగా గుర్తించేందుకు తగిన సందేశాలను ప్రసారం చేశాయి. ఇరాన్ అధికారుల నుంచి ముందస్తు అనుమతితోనే ఈ నౌకలు ఇలా ప్రయాణించి ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారు.

# తన గురువు డా. జైశెట్టి రమణయ్య మరణం పట్ల కేసీఆర్ సంతాపం.



హైదరాబాద్ తనకు చదువు చెప్పిన గురువు, జగిత్యాలకు చెందిన ప్రముఖ చరిత్రకారుడు, రిటైర్డ్ లెక్చరర్ డా. జైశెట్టి రమణయ్య మరణం పట్ల, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా తనకు గురువుగా, అత్యంత ఆత్మీయుడైన రమణయ్య తో తనకున్న అనుబంధాన్ని కేసీఆర్ స్మరించుకున్నారు. రమణయ్య సిద్దిపేటలో లెక్చరర్గా పనిచేస్తున్న సమయంలో, తను ఇంటర్మీడియట్ విద్యార్థిగా తన దగ్గర విద్యనభ్యసించిన సందర్భాన్ని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. అయన మరణంతో శొకతప్త హృదయులైన కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. రమణయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.కాగా.. 1971లో సిద్దిపేటలో జూనియర్, డిగ్రీ కాలేజీలో హిస్టరీ లెక్చరర్గా డా. జైశెట్టి రమణయ్య పని చేశారు. చిన్న వయసులోనే ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన అరుదైన వ్యక్తిగా, జగిత్యాలలో మొట్టమొదట డాక్టరేట్ పొందిన పరిశోధన విద్యార్థిగా అయనకు కి పేరున్నది. "సౌత్ ఇండియా టెంపుల్స్" అనే పరిశోధనాత్మక గ్రంథాన్ని సమర్పించి జైశెట్టి రమణయ్య పీహెచ్డీ డాక్టర్ పట్టాను పొందారు.

# తాడిపత్రిలో కాల్పుల కలకలం



తాడిపత్రి ఏడేళ్ల బాలుడిని దారుణంగా చంపిన సర్వేష్పై పోలీసులు ఆరు రౌండ్లు కాల్పులు జరిపారు. కోన ఉప్పలపాడులో ఏడేళ్ల బాలుడు హేమచంద్రను డబ్బు కోసం కిడ్నాప్ చేసి సర్వేష్ హత్య చేసిన విషయం తెలిసిందే. పోలీసులు నిందితుడు సర్వేష్ను అదుపులోకి తీసుకున్నారు. సీన్ రీకన్ స్ట్రక్షన్ చేస్తుండగా నిందితుడు సర్వేష్ పారిపోయేందుకు యత్నం చేసాడు. సీఐ రామసుబ్బయ్య, మరో కానిస్టేబుల్పై బీరు బాటిల్తో దాడి చేశాడని పోలీసులు అంటున్నారు. ఆత్మరక్షణ కోసం సర్వేష్పై ఆరు రౌండ్ల కాల్పులు జరిపామని అంటున్నారు. ఇందులో నాలుగు రౌండ్లు గాలిలోకి రెండు రౌండ్లు మోకాళ్ళ కిందకు కాల్చారు. ఘటనలో సిఐ రామసుబ్బయ్య, మరో కానిస్టేబుల్ వెంకటేష్ నాయక్ కు గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం పోలీసులు, నిందితుడు తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన సీఐ, కానిస్టేబుల్ను ఎస్పీ, అడిషనల్ ఎస్పీ రోహిత్ చౌదరీపరామర్శించారు.

# తెనాలిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

గుంటూరు.. తెనాలి పట్టణంలో శ్రీరామ నవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు,. తెనాలి పట్టణంలోని వాడవాడలలో భక్తులు ఉత్సాహంగా పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. తెనాలి గాడిబావి సెంటర్ల వద్ద సీతారాముల కళ్యాణ ఉత్సవం వైభవంగా జరిగింది. వేదమంత్రాల నడుమ అర్చకులు నిర్వహించిన ఈ దివ్య కళ్యాణ కార్యక్రమాన్ని చూడటానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కళ్యాణం అనంతరం భక్తమహాసైనులకు నుచ్చాలా తరంపరాలను ప్రసాదంగా అందించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రసాదాన్ని స్వీకరించారు. అలాగే తెనాలి హనుమాన్ చౌక్ ప్రాంతంలోని రామమందిరంలో కూడా సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. ఆలయ ప్రాంగణం పుష్పాలతో అలంకరించి పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ వేడుకల ద్వారా పట్టణంలో భక్తి, ఆధ్యాత్మికత మరింత పెరిగింది. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు. స్థానిక నిర్వాహకులు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంపై భక్తులు అభినందనలు తెలిపారు. మొత్తంగా తెనాలి పట్టణం భక్తిరసంలో మునిగిపోయింది.

## ధ్వజారోహణంతో వైభవంగా శ్రీ కోదండరామస్వామి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

తిరుపతి / ఒంటిమిట్ట 2026 మార్చి 27 ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ లగ్నంలో పాంచరాత్ర ఆగమశాస్త్రబద్ధంగా గరుడపటాన్ని ప్రతిష్టించి శాస్త్రోక్తంగా ధ్వజారోహణ ఘట్టం నిర్వహించారు. కంకణబట్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ముందుగా గరుడ ధ్వజపటాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి గరుడ ప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోల్మీలనం నిర్వహించారు. ధ్వజస్తంభానికి నవకలశ పంచామృతాభిషేకం చేసినట్టు చెశారు. రాగతాళ నివేదన ద్వారా ఇంద్రాది సకలదేవతలను, నవగ్రహాలను, అష్టదిక్పాలకులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించి ధ్వజారోహణం నిర్వహించారు.ఈ సందర్భంగా వేదపండితులు చతుర్వేద పారాయణం చేశారు.ఈ కార్యక్రమంలో డెప్యూటీ ఈవోలు ఎ. ప్రశాంతి, ఎ. శివప్రసాద్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రజత కాంతుల్లో మెరిసిపోతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవ శోభ



బద్వేలు కడప జిల్లా ఒంటిమిట్టలోని పవిత్రక్షేత్రమైన శ్రీ కోదండరామస్వామి ఆలయంలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల హృదయాలను పరవశింపజేసేలా టిటిడి అత్యంత వైభవంగా విద్యుత్ అలంకరణలను చేపట్టింది. వెన్నెలను తలపించే వెలుగుల మధ్య ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక ఆనందాన్ని ప్రసరింపజేస్తూ భక్తులకు దివ్యానుభూతిని అందిస్తున్నాయి. ఒంటిమిట్ట ఆలయం లోపల మరియు వెలుపల ప్రాంతాలు, పరిసర ప్రాంతాలు, టిటిడి భవనం, వాహన మండపం, ఆలయం ముందు గార్డెన్, ప్రధాన కూడళ్లు, అలాగే ఒంటిమిట్ట నుండి మాధవవరం వరకు మార్గమంతా విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. నాలుగు మాడ వీధులు, పుష్కరిణి, పార్కింగ్ ప్రాంతం, ఒంటిమిట్ట పరిసర ప్రాంతాలు, కల్యాణ వేదిక తదితర ప్రాంతాలు రాత్రివేళల్లో రజత కాంతులతో మెరిసిపోతూ బ్రహ్మోత్సవాలకు అపూర్వమైన శోభను చేకూర్చుతున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా 30కి పైగా దేవతామూర్తుల పెద్ద బొమ్మలు, 70కు పైగా ప్రత్యేక డిజైన్ బోర్డులు, అలాగే అనేక అద్భుత ఇల్యూమినేషన్ బోర్డులను ఏర్పాటు చేశారు.



దేవాతామూర్తుల పెద్ద బొమ్మలలో శ్రీరామ పట్టాభిషేకం, శ్రీరామ కల్యాణం, అయోధ్య రాముడు, రామబాణం, ఏనుగు మీద శ్రీవారు, గరుత్మంతుడిపై శ్రీవారు, శ్రీ పద్మనాభ స్వామి, అమ్మవారి త్రీడీ రూపం, శ్రీరాముడు ? శబరి, దశావతారాలు, అష్టలక్ష్ములు వంటి దివ్యరూపాలు విద్యుత్ కాంతుల్లో ప్రకాశిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక సౌందర్యాన్ని పంచనున్నాయి. అదేవిధంగా 20 వేల సీరియల్ లైట్స్, 10 వేల ఫ్లడ్ లైట్లు, 500 రంగు రంగుల లైట్లు, 40 జనరేటర్లు, వివిధ రకాల తోరణాలతో ఒంటిమిట్ట అంతా ప్రకాశవంతంగా మారి బ్రహ్మోత్సవాల వైభవాన్ని మరింత పెంచనున్నాయి.

## కనుల వైభోగమే శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలు




కౌతాళం కనుల వైభవంగా అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ కళ్యాణం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మేళా తాళాలు పండితుల వేద మంత్రాలు ఒక్కటైనా శ్రీ సీతారాముల కళ్యాణం చూడముచ్చట కనులవిందుగా జరిగింది. శ్రీరామనవమి సందర్భంగా రాజనగర్ క్యాంపులో అంగరంగ వైభవంగా శ్రీరాముని ఆలయంలో పూల అలంకరణ విద్యుత్ దీపాలతో కనువిందు చేశాయి. శ్రీ సీతారాముల కళ్యాణం చూడటానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు తరలివచ్చారు. కళ్యాణ వేదికలో బాపిరాజు వారి సతీమణి జాహ్నవి దంపతులుగా కూర్చున్నారు. వారి ఆధ్వర్యంలో వేద పండితులు చేతులు మీదుగా శ్రీ సీతారాముని కళ్యాణం నిర్వహించారు. నైవేద్య టెంకాయలు కొట్టి పూజలు నిర్వహించి ముక్కులు తీర్చుకున్నారు. పలువురు రాజకీయ నాయకులు శ్రీరాముని ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం తిలకించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ పెద్దలు భక్తులు కు అన్నదాన వసతి కార్యక్రమాలు నిర్వహించారు. పలువురు నాయకులకు పలా ప్రసాదములు అందించారు

## శ్రీ సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు







**ఖమ్మం ప్రతినిధి మార్చి 27 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల సారధి నగర్ లోని శ్రీరామ మందిరం వద్ద నిర్వహిస్తున్న వ వార్షికోత్సవం లో భాగంగా శ్రీ సీతారాముల కల్యాణానికి 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ దంపతులు పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మంగళ వాయిద్యాలతో మహిళలందరూ సామూహికంగా సీతారాముల మీద అమితమైన భక్తితో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళ్యాణానికి సంబంధించి సామాగ్రిని వెంట తీసుకొని వెళ్లారు. తలంబ్రాలు తీసుకొని వెళ్తుంటే మహిళలు వారి ఇళ్ళ ముందు స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణోత్సవంలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని నడిపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగం అంజయ్య, వంగాల వెంకటేశ్వర్లు, చేతి కృష్ణ, వేల్పుల రమణ, తొగరు భాస్కర్, కన్నం రమేష్, బాల్దే నాగేశ్వరరావు, శనిగరం ఉప్పలయ్య, జెట్ట కృష్ణయ్య, దయ్యాల నాగేశ్వరరావు, చుంచు వెంకటేశ్వర్లు, దాచేపల్లి మల్లయ్య, ఎరకనబోయిన వెంకటేశ్వర్లు మంగ యాదయ్య, బాలం బిక్షం, ఎమ్మె రామకృష్ణ, గోనెల రవిశంకర్, తవిడ బోయిన శ్రీనివాస్, బుంగ శ్రీనివాస్, చిందం సైదులు తదితరులు పాల్గొన్నారు

# బెల్లంపల్లిలో అంగరంగ వైభవంగా శ్రీరామ నవమి వేడుకలు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 26** : శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే దంపతులు గడ్డం వినోద్ రమాదేవి,మున్సిపల్ చైర్ పర్సన్ దావా స్వాతి రమేష్ బాబుధర్మ ఘుంట,బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి మార్చి 27: బెల్లంపల్లి పట్టణంలో శ్రీరామనవ వేడుకలను స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ తోపాటు ఆయన సతీమణి రమాదేవి, బెల్లంపల్లి పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు రమేష్ బాబులు సంయుక్తంగా కోదండ రామాలయంలోని శ్రీరామనవమి వేడుకలకు హాజరై కళ్యాణ మహోత్సవ వేడుకలను శుక్రవారం నాడు నిర్వహించారు. అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం వేడుకలు బెల్లంపల్లి పట్టణంలోని కోదండ రామాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి వారి సతీమణి రమాదేవికి దేవాదయ శాఖ అధికారులు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు, సీతారాముల కల్యాణ వేడుకలను ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి దంపతులు ప్రత్యక్షంగా వీక్షించారు. బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో సీతారాముల కల్యాణ వేడుకల్లో పాల్గొని స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ సీతారాముల వారికి మొక్కులు చెల్లించుకొని నియోజకవర్గంలోని ప్రజలందరూ సుభిక్షంగా, పాడిపంటలతో,సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి దంపతులను ఆశీర్వదిఆయురారోగ్యాలతో ఉండాలని పుణ్య దంపతులకు సీతారాముల దీవెనలు ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలను ఎమ్మెల్యే దంపతులు హాజరైన భక్తులకు తెలిపారు. కోదండ రామాలయంలో జరుగుతున్న సీతారాముల కల్యాణ మహోత్సవ వేడుకలకు హాజరైన భక్తులకు స్వచ్ఛంద సంస్థలు తిలక్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంబలి మరియు మంచినీటిని అందజేయగా గౌసే కాలం గౌస్ ఏ ఆలం సొసైటీ వారు భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా సేవలను అందించారు అదేవిధంగా బెల్లంపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హాజరైన భక్తులకు భోజనాది సదుపాయాలను టిటిడి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేయగా భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోదండ రామాలయం ఆలయ ధర్మకర్త బండి రాము తోపాటు కార్యనిర్వాహకసభ్యులు,పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగం శెట్టి సత్యనారాయణ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మతమార్ సూరిబాబు,మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ తోపాటు పట్టణానికి చెందిన పలువురు కౌన్సిలర్స్, అధికారులు,తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు. బుగ్గ దేవాలయంలోనూ రాముల వారి కళ్యాణ మహోత్సవ వేడుకలు. శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బెల్లంపల్లి మండలంలోని కన్నాలగ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీరామనవమి కళ్యాణోత్సవంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి తో పాటు ఆయన సతీమణి రమాదేవి పాల్గొని సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం దేవాలయంలోని శివాలయంలో కూడా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బెల్లంపల్లి మండలంలోని ఆకినపల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి ప్రత్యేక పూజాది కార్యక్రమాలను చేసి బెల్లంపల్లినియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. శ్రీరామనవమి పర్వదినం ప్రజల జీవితాల్లో శాంతి,సౌభాగ్యాలు నింపాలని కోరుకుంటూ ఎమ్మెల్యే ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బెల్లంపల్లి మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు,ఆలయ కమిటీ చైర్మన్ మహేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్,సర్పంచులు,స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 27 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లతో పాటు ఇతర డ్రైవర్లకు గురువారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్జా ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ఈ నెల 25 నుంచి 31 తారీకు వరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వాహన డ్రైవర్లు వాహనదారులు తప్పకుండా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని కారులో ప్రయాణించేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని అందువలన కలిగే అనర్థాలపై నష్టాలపై డ్రైవర్లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట ఎస్సై గొపతి సురేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## ధర్మారం మండలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు.. ధర్మారంలో పాల్గొన్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మారం, మార్చి 27: పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పలు గ్రామాల్లో శ్రీరామనవమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ధర్మారం, ఖిలావనపర్తి, కమ్మర్ ఖాన్ పేట, బుచ్చయ్యపల్లి గ్రామాలలోని శ్రీ రామాలయాలలో ఈ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ధర్మారంలో ఆలయ నిర్వాహకులు, ధర్మకర్తలు పూస్కురు పద్మజ జితేందర్ రావు, ఖిలావనపర్తి గ్రామంలో ఆలయ కమిటీ చైర్మన్ మెట్టుపల్లి అశోక్ రావు ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా ఆలయాలలో వేద పండితులు సీతారామ కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ధర్మారంలో నిర్వహించిన వేడుకలకు రాష్ట్రమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్‌ను ఆలయ ధర్మకర్తలు పద్మజ జితేందర్ రావు సన్మానించారు. ఖిలా వనపర్తి గ్రామంలో జరిగిన వేడుకలకు నంది మేడారం ప్యాక్స్ మాజీ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి హాజరయ్యారు.

# ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ ట్రస్ట్

**ట్రస్ట్ నిర్వహణలో దాతలు,**
**సిబ్బంది సహకారం మరువలేనిదిత్వరలో**
**విజయవాడ , అనంతపురంలో తలసేమియా సెంటర్లు ఏర్పాటు**
**తలసేమియా వ్యాధిపై అవగాహన కోసం**
**మే 10న హైదరాబాద్ లో రన్**
**మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి**
**కుప్పం నియోజకవర్గంలో ముగిసిన**
**నారా భువనేశ్వరి 4 రోజుల పర్యటన**



కుప్పం, మార్చి 27: ఎన్టీఆర్ ఆశయ సాధనలో ముందుంటామని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి అన్నారు. ఆపన్నులను ఆదుకునేందుకు ట్రస్ట్ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లో భువనేశ్వరి పర్యటించారు. అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మహిళలతో సమావేశమయ్యారు. 4వ రోజు పర్యటనలో ముందుగా శ్రీరామ నవమిని పురస్కరించుకుని కుప్పంలో కోదండరామ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కుప్పంలో ముఖ్యమంత్రి చంద్రబాబు గారి బాల్య స్నేహితుడు చంద్రశేఖర్ ఇంటికి భువనేశ్వరి వెళ్లారు. కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన టీడీపీ కార్యకర్త బాల కుమార్ కుటుంబసభ్యులను పరామర్శించారు. టీడీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పేదలకు అండగా ట్రస్ట్ సేవలు ఎన్టీఆర్ స్ఫూర్తితో, సీఎం చంద్రబాబు సహకారంతో ట్రస్ట్ సేవలు కొనసాగిస్తున్నామని నారా భువనేశ్వరి అన్నారు. కుప్పం టీటీడీ కల్యాణ మండపంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వయం ఉపాధికి చేయూత కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి 29 సంవత్సరాలు పూర్తయింది. చంద్రబాబు గారు రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల ట్రస్ట్ బాధ్యతలు నాకు అప్పగించారు. చంద్రబాబు గారు అందించిన స్ఫూర్తితో ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళున్నాం. తలసేమియా వ్యాధిగ్రస్తులకు మా వంతు సాయం అందిస్తున్నాం. దాతలు కూడా మాకు సాయంగా నిలుస్తున్నారు. త్వరలోనే విజయవాడ , అనంతపురంలో కూడా తలసేమియా సెంటర్లు ప్రారంభిస్తాం. ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్, విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతిలో నాలుగు బ్లడ్ బ్యాంక్స్ నిర్వహిస్తున్నాం. త్వరలో విజయవాడలో ప్రారంభిస్తాం. తలసేమియా బాధితుల కోసం మే 10న హైదరాబాద్ లో నిర్వహించే రన్ లో అందరూ పాల్గొని వారికి ధైర్యం చెప్పాలని భువనేశ్వరి కోరారు. ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి కల్పనఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపుల నిర్వహిస్తున్నాం. వీటి ద్వారా 23 లక్షలమందికి సేవలు అందించాం. ఇందుకోసం రూ.23 కోట్లు ఖర్చు చేశాం. ఎన్టీఆర్ సంజీవని ద్వారా పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తున్నాం. ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నాం. ఏజెన్సీ ఏరియాల్లో హెల్త్ క్యాంప్స్ నిర్వహిస్తున్నాం. హైదరాబాద్ గండిపేటలో ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్, డిగ్రీ కాలేజ్ ఉన్నాయి. ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్ ద్వారా గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే పిల్లలకు గణితం, ఆంగ్లంలో పట్టు సాధించేలా శిక్షణ అందిస్తున్నాం. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఇన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామంటే అందుకు దాతలు, మా సిబ్బంది సహకారమే కారణం. ఒకప్పుడు ఇంటికే పరిమితమైన నాకు చంద్రబాబు గారు హెరిటేజ్ బాధ్యతలు అప్పగించినప్పుడు ఏం చేయాలో, ఎలా మాట్లాడాలో కూడా తెలిసేది కాదు. ఏదైనా చేయగలను అని ధైర్యంగా అడుగు ముందుకు వేస్తే విజయం సాధించగలం. మహిళల ఆర్థక స్వావలంబన కోసం కుప్పంలో స్త్రీ శక్తి స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేశాం. ఇక్కడ శిక్షణ తీసుకున్న మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడుతున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళల ఉత్పత్తులు మార్కెటింగ్ కోసం హైదరాబాద్ లో స్త్రీ శక్తి హస్తకళ స్టోర్ ఏర్పాటు చేశామని భువనేశ్వరి తెలిపారు. అనంతరం 40 మంది మహిళలకు కుట్టు మిషన్లు, 30 మందికి తోపుడు బండ్లు , పలువురికి వినికిడి మిషన్లను భువనేశ్వరి అందజేశారు.





## ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు నిరంతరం నిఘా..

**మూడు నెలల్లో 45 కేసులు నమోదు.**
**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు ?**
**జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**

రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి 27 (ప్రజాబలం ప్రతినిధి)జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టే దిశగా పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టి నిఘాను కఠినతరం చేసి నిరంతర తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఇసుక త్రవ్వకాలు, రవాణా చేపడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు.ఈ మేరకు శుక్రవారం రోజున ఒక ప్రకటన జారీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వచ్చేనెల ఒకటో తేదీ నుంచి మన ఇసుక వాహనం ద్వారా ఇసుక సరఫరా చేయాలని,అక్రమంగా ఇసుక రవాణా చేసిన ,నిల్వలు ఉంచిన వారిపైనా కేసులు నమోదు చేసి,సంబంధిత వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందన్నారు.గడిచిన మూడు నెలల వ్యవధిలో జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై వరుస దాడులు నిర్వహించి మొత్తం 45 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఇకపై కూడా అక్రమ ఇసుక రవాణాపై ఎలాంటి సడలింపు లేకుండా కఠినంగా వ్యవహరించాలని పోలీస్ స్టేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు.ఇసుక అక్రమ రవాణా లేదా అక్రమ నిల్వలపై ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని అధికారులు తెలిపారు.



## మంత్రి జూపల్లికి అంతర్జాతీయ 'శాంతి' పురస్కారం

**బౌద్ధ వారసత్వ పరిరక్షణ, అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడి ప్రోత్సాహానికి దక్కిన గౌరవం**
**విశ్వశాంతికి బౌద్ధమే మార్గం: మంత్రి జూపల్లి కృష్ణారావు**
**బుద్ధవనం ఇక గ్లోబల్ పీస్ సెంటర్.. అట్టహాసంగా అంతర్జాతీయ బౌద్ధ సదస్సు ప్రారంభం**
**బౌద్ధ వారసత్వానికి ప్రపంచ స్థాయి గుర్తింపు.. బుద్ధవనం ఇక 'వరల్డ్ పీస్ సెంటర్స్**



హైదరాబాద్ మార్చి 27: విద్వేషాలు, విభేదాలతో సతమతమవుతున్న ఆధునిక ప్రపంచానికి గౌతమ బుద్ధుని కరుణ, అహింసలే మానవాళిని కాపాడగలవని, ఆయన బోధనలు సమకాలీన సమస్యలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఉద్ఘాటించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని హరిత ప్లాజాలో జరిగిన 'అంతర్జాతీయ బౌద్ధ శాంతి సదస్సు - 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బౌద్ధ వారసత్వ పరిరక్షణ, ప్రపంచ శాంతి స్థాపనలో, అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడిలో మంత్రి చూపుతున్న చొరవను గుర్తిస్తూ 'ఇంటర్నేషనల్ ఇంటర్‌ఛేంజ్ డెవలప్‌మెంట్ అసోసియేషన్' ఆయనకు ప్రతిష్ఠాత్మకమైన 'గ్రాండ్ ప్రైజ్ ఫర్ కాంట్రిబ్యూషన్ టు వరల్డ్ పీస్' అవార్డును ప్రదానం చేసింది. అసోసియేషన్ అధ్యక్షుడు మున్ యోంగ్ జో ఈ పురస్కారాన్ని అందజేస్తూ, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నవారికి ఆసరగా నిలుస్తూ..మానవ విలువల కోసం కృషి చేస్తున్న మంత్రి సేవలను కొనియాడారు. అవార్డును స్వీకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న శాంతి, సహనం, అహింస విలువలకు లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. సదస్సులో మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ గడ్డ వేల ఏళ్లుగా బౌద్ధ వైభవానికి నిలయమని గుర్తుచేశారు. కృష్ణా నదీ తీరాన ఆచార్య నాగార్జునుడు మాధ్యమిక వాదాన్ని, శూన్యతా సిద్ధాంతాన్ని ప్రవచించి, ఈ ప్రాంతాన్ని విశ్వవిద్యాలయంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఫణిగిరి, నేలకొండపల్లి, ధూళికట్ట వంటి చారిత్రక ప్రదేశాలు కేవలం పురావస్తు కేంద్రాలు మాత్రమే కావని, అవి మన మహోజ్వల నాగరికతకు సజీవ సాక్ష్యాలని ఆయన అభివర్ణించారు.ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణను అంతర్జాతీయ బౌద్ధ పర్యాటక చిత్రపటంలో అగ్రగామిగా నిలబెడతామని మంత్రి స్పష్టం చేశారు. నాగార్జున సాగర్ వద్ద 274 ఎకరాల్లో నిర్మించిన తెలంగాణ బౌద్ధ వారసత్వాన్ని ప్రస్తావిస్తూ నాగార్జునసాగర్ ప్రాంతంతో ఆచార్య నాగార్జునకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేశారు. ఫణిగిరి, నేలకొండపల్లి, ధూలికట్ట, కోటిలింగాల వంటి చారిత్రక క్షేత్రాల సంరక్షణ, అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమగ్ర బౌద్ధ పర్యాటక వలయాన్ని రూపుదిద్దుతూ యాత్రికులకు ప్రపంచ స్థాయి అనుభవం కల్పించనున్నట్లు తెలిపారు.తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుద్ధవనం ప్రాజెక్ట్ నిర్వహించిన ఈ సదస్సు ప్రపంచ శాంతి దిశగా కొత్త పుంతలు తొక్కుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారుఈ కార్యక్రమంలో శ్రీలంక బౌద్ధ శాసన మంత్రి ప్రొఫెసర్ హినిదుమ సునీల్ సేనెవి, వియత్నాం ప్రతినిధి డాక్టర్ తిచ్ నాత్ తు, బుద్ధవనం ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ మల్లేపల్లి లక్ష్మయ్య, పురావస్తు శాఖ డైరెక్టర్ అర్జున్ రావు, సదస్సు కోఆర్డినేటర్ శివనాగి రెడ్డితో పాటు 22 దేశాల నుంచి వచ్చిన 150 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక వాతావరణంలో సీతారాముల కళ్యాణం. కుటుంబంతో హాజరైన శ్రీనివాస్ బాబు.

జయశంకర్ భూపాలపల్లి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాటారం మండలం, ధన్వాడ గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో అత్యంత భక్తిశ్రద్ధలతో,శుక్రవారం ఘనంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనివాస్ బాబు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ మండపం వద్ద స్వామి వారి దివ్య కళ్యాణాన్ని కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యక్షంగా దర్శించుకున్నారు. కళ్యాణ వేడుకల సమయంలో హారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగే ఈ పవిత్ర వేడుకలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ఇలాంటి దైవ కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడిన శ్రీనివాస్ బాబు ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అభివృద్ధి, ప్రజల సంక్షేమం తన ప్రధాన లక్ష్యమని ఎప్పటికప్పుడు ప్రజలతో కలిసి ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

### యానం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి అశోక్ కు జన నీరాజనం

యానం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గొల్లపల్లి అశోక్ కు జనం నీరాజనం పలుకుతున్నారు. రెండోసారి ఎంఎల్ఏ గా గెలిపించాలని కోరుతూ గొల్లపల్లి ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఏ ప్రాంతంలో ప్రచారం నిర్వహించినా ప్రజలు అడుగడుగునా మద్దతు ప్రకటిస్తూ ఆశీర్వాదం ఇస్తున్నారు.యానం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్ధానీ దినేష్ తో కలిసి గొల్లపల్లి యానంలోని అనేక ప్రాంతాలలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. యానాంలోని దరియాలతిప్ప, సావిత్రి నగర్, స్థానిక బీమ్ నగర్, యూకేవీ నగర్ లలో ఎన్నికల ప్రచారం మద్దతుదారులతో ఉత్సాహంగా సాగుతుంది. అణువణువునా గొల్లపల్లి అశోక్ కి కార్యకర్తలు, అభిమానులు, మహిళలు హారతులు ఇచ్చి పూల వర్షంతో స్వాగతం పలికారు...ఈ సందర్భంగా గొల్లపల్లి అశోక్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు చారిత్రాత్మక అవసరం అని, ఇన్నాళ్లు అభివృద్ధికి నోచుకోకుండా పేదరికంతో నిండిన యానాన్ని రక్షించుకునేందుకు తనను గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ గెలుపు ద్వారా పేద ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి సొంత గృహాలు ఏర్పాటు చేస్తానని, మెరుగైన వైద్యం యానంలోనే జరిగే విధంగా హాస్పిటల్స్ లో ప్రత్యేక వసతులు కల్పిస్తామని, 30 సంవత్సరాల బానిసత్వం నుండి విముక్తి పొంది ప్రజలు స్వేచ్ఛగా ఉండేందుకు తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు.

## గంగాధరలో వైభవంగా సీతారాముల కళ్యాణం



గంగాధర, మార్చి 27: గంగాధర మండలంలోని ర్యాలపల్లి, బూరుగుపల్లి, కోట్లనరసింహులపల్లి, లక్ష్మీదేవిపల్లి, గంగాధర, మధురానగర్, మల్లాపూర్, కురిక్యాల, ఉప్పరమల్యాల, కాసారం, గర్శకుర్తి, గట్టుభూత్కూర్ గ్రామాల్లో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆలయాలను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ పురోహితులు సీతారాముల కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ తంతులో మహిళలు అమ్మవారికి ఓడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు.అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉప్పరమల్యాల, కురిక్యాల, మధురానగర్ లో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఉప్పరమల్యాలలో స్వామివారి కల్యాణానికి కొండగట్టునుండు వచ్చిన పట్టు వస్త్రాలను ఎమ్మెల్యే సమర్పించారు. శ్రీరామనవమి వేడుకలను మండల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో మాజీ చైర్మన్ వెలిచాల తిరుమలరావు, పురుమల్ల మనోహర్, సర్పంచులు ముద్దం నగేష్, కడారి రేణుక కనకయ్య, వేముల భాస్కర్, మాజీ వైస్ ఎంపీపీ కర్ర బాపురెడ్డి, నాయకులు కర్ర కార్తీక్ రెడ్డి, కనకట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన కలిగిస్తున్న బస్సు ప్రమాదాలు

## (సి.హెచ్.ప్రతాప్)

ప్రకాశం జిల్లా మార్కాపురం సమీపంలో జరిగిన భీకర బస్సు-లారీ ఢీకొన్న ఘటన రోడ్డు భద్రతపై అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. ఈ ప్రమాదంలో మరణించిన వారి సంఖ్య 14కు చేరుకోవడం అత్యంత విషాదకరం. బస్సు ఒక్కసారిగా అగ్నిగుండంగా మారడంతో ప్రయాణికులు ప్రాణాలతో బయటపడలేకపోయారు. ఈ దారుణ సంఘటన రవాణా రంగంలోని నియంత్రణ లోపాలను స్పష్టంగా ఎత్తిచూపుతోంది. ప్రయాణికుల భద్రత కంటే లాభాలకే ప్రాధాన్యతనిచ్చే ధోరణి వల్లనే ఇటువంటి ఘోరాలు నిత్యకృత్యమవుతున్నాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో రవాణా శాఖ భద్రతా ప్రమాణాలపై తక్షణ సమీక్షను చేపట్టింది.బస్సు ప్రమాదాలు పెరగడానికి ప్రధానంగా మానవ తప్పిదాలు మరియు సాంకేతిక లోపాలు కారణమవుతున్నాయి. డ్రైవర్ల అతివేగం, అజాగ్రత్త, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి ప్రమాదాలకు ప్రధాన కారణాలు. దీనికి తోడు, సుదీర్ఘ ప్రయాణాల్లో డ్రైవర్లకు తగినంత విశ్రాంతి లేకపోవడం వల్ల నిద్రమత్తులో వాహనంపై నియంత్రణ కోల్పోతున్నారు. మార్కాపురం ఘటనలో బస్సు తగలబడటం అనేది వాహనాల్లోని అత్యవసర ద్వారాలు సరిగా పనిచేయకపోవడాన్ని, అగ్నిమాపక పరికరాలు లేకపోవడాన్ని సూచిస్తోంది. కాలం చెల్లిన బస్సులు రహదారులపై తిరగడం, సరైన సమయానికి మరమ్మతులు చేయకపోవడం వంటి సాంకేతిక లోపాలు కూడా ప్రమాదాలకు దారితీస్తున్నాయి.ప్రభుత్వాలు ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రతి బస్సులో తప్పనిసరిగా స్పీడ్ గవర్నర్లను ఏర్పాటు చేసి, వేగ పరిమితిని నియంత్రించాలి. డ్రైవర్లకు క్రమం తప్పకుండా శిక్షణ తరగతులు నిర్వహించడంతో పాటు, సుదీర్ఘ ప్రయాణాల్లో కచ్చితమైన విశ్రాంతి సమయాన్ని కేటాయించాలి. రవాణా శాఖ అధికారులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఉన్న బస్సులను మాత్రమే అనుమతించాలి. ముఖ్యంగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల విషయంలో భద్రతా నిబంధనల అమలును నిరంతరం పర్యవేక్షించాలి. బస్సుల్లో మంటలు చెలరేగితే తప్పించుకోవడానికి వీలుగా ఆటోమేటిక్ ఫైర్ సప్రెషన్ సిస్టమ్స్ వంటి ఆధునిక సాంకేతికతను నిర్బంధం చేయాలి.రహదారుల నిర్మాణంలో నాణ్యతను పాటించడంతో పాటు, ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్‌లను గుర్తించి అక్కడ రక్షణ గోడలు మరియు వెలుతురు సౌకర్యాలను కల్పించాలి. జాతీయ రహదారులపై సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై కఠినమైన జరిమానాలు మరియు లైసెన్స్ రద్దు వంటి చర్యలు తీసుకోవాలి. ప్రజా రవాణా వ్యవస్థను ఆధునీకరించడం ద్వారానే ప్రజలకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించగలం. అధికారులు కేవలం ప్రమాదం జరిగినప్పుడే స్పందించకుండా, నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి. సమిష్టి కృషితోనే రహదారి భద్రతను సాధించి అమాయక ప్రాణాలను కాపాడుకోవచ్చు.

# రాములోరి పెళ్లికి ఊరంతా సందడి






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 27 మార్చి 2027**భారత రాష్ట్ర సమితి మణికొండ నిక్నుంపూర్ నాయకులు శుక్రవారం రోజున స్థానిక రామ భక్తులు తలపెట్టిన మర్యాద పురుషోత్తముడు రామచంద్రుని, మహాసాధ్వి సీతమ్మ తల్లి కళ్యాణ మహోత్సవములకు ఊరంతా సందడి కాగా, పలుచోట్ల హాజరు కావడం జరిగినది. శ్రీ సీతా రాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలలో భాగముగా మణికొండ క్వార్టర్స్ పైప్ లైన్ రోడ్డు లోని శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయమునకు, మణికొండ షిర్డీ సాయి నగర్ ప్రెసెంట్ వ్యాలీలోని అమృత గ్రాండ్ గేటెడ్ కమ్యూనిటీకి, కే పి ఆర్ కాలనీ లోని సుఖసా మెడోస్ అపార్ట్మెంట్ నకు, వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యములో తలపెట్టిన అలకాపూర్ మహాత్మా గాంధీ పార్కునకు, అలకాపూర్ గంగోత్రి నక్షత్ర అపార్ట్మెంట్ నకు తరలి వెళ్ళిన వారిలో సీతారం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, సంగం శ్రీకాంత్, యాలాల కిరణ్, విజయ లక్ష్మీ, సుమనళిని, భాను చందర్, రాజేంద్ర ప్రసాద్, మంజు, శ్రీధర్, రేఖ తది తరులు కలరు.

# కన్నుల పండుగగా సీతారామచంద్రస్వామి కళ్యాణం

## శ్రీరామ నామంతో మార్మోగిన దేవాలయాలు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 27** ఏటూరు నాగారంశ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రధాన అర్చకులు ఎలా ప్రగడ నాగేశ్వరరావు శర్మ, మణికంఠ శర్మ, ముక్కావల వెంకటనారాయణ శర్మ, హృతిక్ వేదమంత్రాలు మధ్య స్వామి వారి కళ్యాణం శోభయ మానంగా జరిగింది. మట్టెలు మంగళ సూత్రాలు, పూలమాలలు అలంకరించి జిలకర బెల్లాన్ని ఉత్సవమూర్తులకు అలంకరించారు.



సీతారామచంద్రుల కళ్యాణం వేద మంత్రాల మధ్యన భక్తుల శ్రీరామ నామస్మరణతో కళ్యాణ మండపం పులకరించి పోయింది మణికంఠశర్మ వెంకటనారాయణ అర్చకులతో పూలమాలతో నృత్యాలు చేశారు. స్థానిక సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, నరసింహారావు హాజరై సీతారామ చంద్రులకు పట్టు వస్త్రాలు మట్టెలు మంగళ సూత్రాలను అందజేశారు. చుట్టుపట్టు గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. భద్రాచలం నుంచి వచ్చిన తలంబ్రాలను సీతారామచంద్రస్వామి కళ్యాణం అనంతరం అర్చకులచే తలంబ్రాలు పోసి పులకించిపోయారుకళ్యాణం చూడడానికి వచ్చిన భక్తులకు తలంబ్రాలు అందజేశారు భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు సేకరించారు అనంతరం సీతారామచంద్ర స్వామి కళ్యాణానికి చూడవచ్చిన చుట్టూ ప్రక్కల భక్తులందరికీ మహా అన్నదాన ప్రసాదాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అలవాల శ్రీనివాస్, కోశాధికారి దీనబంధు స్వామి, ప్రధాన కార్యదర్శి కత్తెర శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చే న్న రాంబాబు, బాల ప్రసాద్, దన్నపు నేను కిరణ్, పెండ్యాల సంతోష్, వెలకంటి శ్రీనివాస్, బాలే సతీష్, సిసింద్రీ. , ఎక్కడి జగదీష్, గీకు రూ అనిల్, పాల్గొన్నారు

# రామప్ప రామలింగేశ్వర స్వామి దర్శించుకున్న జలశక్తి మంతుత్వ శాఖ కార్యదర్శి కాంతారావు




**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 27** రామప్పజలశక్తి మంత్రిత్వ శాఖ లో జలవనరులు, నదుల అభివృద్ధి మరియు గంగా పునరుజ్జీవన శాఖ కార్యదర్శి ). ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు హరీష్ శర్మ ఉమాశంకర్ లు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ మండపంలో ఈవో ఇమ్మడి భాస్కర్ శాలువతో సత్కరించారు. తర్వాత ఆలయ చరిత్ర శిల్పకలా వైభవాన్ని టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ వివరించారు వారి వెంట స్థానిక తహసీల్దార్ గిరిబాబు, ఎస్ఐ రాజు, ఆర్ ఐ రమేష్ టూరిస్ట్ పోలీసులు దశరథ్, శ్రీకాంత్, దేవాదాయ, పురావాస్తు, పోలీస్ రెవిన్యూ సిబ్బంది ఉన్నారు

# కొర్విచెల్మ గ్రామంలోని శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలు




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 27 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలోని శ్రీ సీతారాముల కళ్యాణం వేడుకలను,వధువు శ్రీసీతాదేవి పైపు మల్యాల భాగ్యలక్ష్మి చంద్రమౌళి,వరుడు శ్రీరాముల వైపు రాందేని శిరిష వినోద్ కూర్చున్నారు.వీరితో పాటు కొర్విచెల్మ గ్రామంలో శ్రీ హనుమాన్ మాల స్వామిలతో పాటు,గ్రామ ప్రజలతో కలిసీ శ్రీ సీతా రాముల గుడి వద్ద ఘనంగా నిర్వహించారు.శుంక్రవారం ఈ వేడుకలను ముందుగా పెళ్లి పెద్దలుగా కూర్చున్న వారి ఇంటి ముందు నుంచి గుడి వద్దకు శ్రీ సీతారాములను శ్రీ హనుమాన్ మాల స్వామి స్వాముల ఆధ్వర్యంలో ఊరేగింపుతో,డప్పు వాయిద్యాలతో,కలిసి గుడి వద్దకు ఘనంగా తీసుకోవడం జరిగింది.అనంతరం శ్రీసీతా రాముల కళ్యాణం హిందూ సంప్రదాయపదం పద్ధతిలో శ్రీ పండితులు చరణ్ స్వామి ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో పెళ్లి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.అనంతరం వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు,అన్న ప్రసాద్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ మాల స్వాములు,గ్రామ ప్రజలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీ నీ అన్ని విధాలుగా అగ్రగామిగా అభివృద్ధి చేస్తా ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చి 27** ఆలేరు పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన మున్సిపల్ చైర్మన్ బిజిన బాలమణి భాస్కర్ వైస్ చైర్మన్ ఆంజనేయులు కౌన్సిలర్లకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేసినారు 2026 27 ఆర్థిక సంవత్సరం యొక్క బడ్జెట్ ప్రత్యేక సమావేశానికి సంబంధించిన అంశాలలో చర్చించి ఆలేరు మున్సిపాలిటీ ని పట్టణాన్ని అభివృద్ధి పనులపై సమీక్ష



నిర్వహించి రోడ్లు డ్రైనేజ్ స్ట్రీట్ లైట్ వంటి ప్రాథమిక సదుపాయాలు మెరుగుదలకు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించి స్వచ్ఛత పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తూ ప్రతి వార్డు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు తాగునీటి సమస్యలు ఎక్కడైనా ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు మన ఆలేరు మున్సిపల్ పట్టణ అభివృద్ధి కోసం అందరం కలసి పనిచేయాలి ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించడం మన బాధ్యత అన్నారు ప్రతి వార్డులో ప్రాథమిక సదుపాయాలు మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మంచి జీవన పరిణామం ప్రమాణాలు కల్పించాలన్నారు ప్రభుత్వం పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు కృషి చేయాలి ప్రజలకు అందుతున్న సేవలను మరింత వేగంగా పారదర్శకంగా అందించాలని సూచించి ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా చర్యలు తీసుకోవాలి పన్నులు ఆదాయం వనరుల పెంపు ద్వారా మున్సిపాలిటీ ఆర్థిక స్థితి బలపడేలా కృషి చేయాలని అధికారులకు సూచన చేస్తూ ప్రజల సమస్యలను వినేందుకు వార్డు స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రజలు మెచ్చిన ప్రజా ప్రభుత్వ పాలన ఇందిరమ్మ పాలన లో ఏ ఒక్క వర్గానికి ఇబ్బంది కలగకుండా అన్ని రంగాల ఆలేరును అగ్ర గ్రామీణ అన్ని అంగులతో 30 కోట్లతో అభివృద్ధి పనులు వేగవతం పెంచి రాబోయే కాలంలో ఎలాంటి ఇబ్బందులు కలవకుండా మందస్తు చర్యలు కోసం ప్రణాళికలు చేసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# శ్రీరామనవమి పల్లకిలో రాముడు సీత పల్లకి యాత్రలో పాల్గొన్న ఏపీ ఓ అంజిరెడ్డి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 27 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** దేశమంతటా శ్రీరామ నవమి సందర్భంగా శ్రీరామ కళ్యాణ మహోత్సవం రంగ రంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు పల్లకిలో శ్రీరాముడు సీతమ్మను ఊరేగింపు కన్నుల పండుగగా భక్తి శ్రద్ధలతో ఎంతో సంతోషంగా ప్రజలందరూ స్వామివారికళ్యాణ మహోత్సవంలోపాల్గొన్నట్టు ఏపీవో అంజిరెడ్డి తెలిపారు

## శ్రీరామనవమి వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 27** ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాలలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బీర్ల ఫౌండేషన్ చైర్పర్సన్ బీర్ల అనిత కలసి యాదగిరిగుట్ట మండలం సైదాపురం మైలార్ గూడెం వంగపల్లి యాదగిరిగుట్ట పట్టణంలోని ఐదో వార్డు ఆరో వార్డు శ్రీరామ్ నగర్ పలు కార్యక్రమాల్లో పాల్గొని తుర్కపల్లి మండల కేంద్రాల్లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయాల్లో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో వేడుకల్లో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గంలోని ప్రజలందరూ శ్రీరామనవమి సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవంలో ఉత్సాహంతో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నందుకు ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాబోయే కాలంలో ఆలేరు నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ప్రజల కోసం పనిచేసే సేవకుడిగా ప్రజలకు ఎల్లవేళ అందుబాటులో ఉంటూ నా జీవితం ప్రజల సేవకే అంకితం చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే దంపతులకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపినారు







## రన్ ఫర్ జీసస్ పోస్టర్ ఆవిష్కరణప్రపంచ శాంతికై ఖమ్మంలో ర్యాలీ








**ఖమ్మం ప్రతినిధి మార్చి 27 (ప్రజాబలం)** ఖమ్మం నాయుడుపేట కతోలిక బిషప్ హౌస్ నందు రన్ ఫర్ జీసస్ పోస్టర్ ను ఆవిష్కరించినారు క్రైస్తవులందరి ఆధ్వర్యంలో ఖమ్మం లో ఏప్రిల్ నాలుగో తేదీ శనివారం ఉదయం6 గంటలకు రన్ ఫర్ జీసస్ అనే కార్యక్రమం నిర్వహించనున్నట్లు, నాయుడుపేట బిషప్ హౌస్ నందు కతోలిక బిషప్ శ్రీ శ్రీ డాక్టర్ సగిలి ప్రకాష్ కోఆర్డినేటర్ రెవరెండ్ ఫాదర్ తప్పేట శౌరి ఆధ్వర్యంలో పాస్టర్ల సమావేశము జరిగినది ఈ క్రమంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం తూర్పు మధ్య దేశాలలో జరుగుతున్న యుద్దాలను నివారించాలని మానవాళికి జరుగుతున్న అపార నష్టాన్ని నివారించాలని తక్షణం యుద్ధం ఆగిపోవాలని ప్రపంచమంతా శాంతి నెలకొల్పాలని దీని ద్వారా సర్వమానవాళి శాంతిసమాధానాలతొ జీవించాలని శాంతి కై ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపినారు శనివారం ప్రపంచ శాంతి కోసం ప్రార్థించాలని ర్యాలీ చేయాలని, ఈ ర్యాలీ రన్ ఫర్ జీసస్ పేరుతో శనివారం ఉదయం 6 గంటలనుండీ కొనసాగించాలని నిర్ణయించడం జరిగింది ఇది ఖమ్మం జిల్లా క్రైస్తవులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుంది. గుడ్ ఫ్రైడే అనంతరము యేసు క్రీస్తు చనిపోయి లేచిన పునరుద్దాన సందర్భంగా ప్రస్తుత ప్రపంచంలో ఉన్న అస్థిరత పోవాలని శాంతిని ఆకాంక్షిస్తూ రేవరెండ్ ఫాదర్లు పాస్టర్లు చర్చి ఇతర డి నామినేషన్లు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరినారు ఈ యొక్క కార్యక్రమానికి హాజరయ్యేవారు తెల్ల టీ షర్ట్, టోపీ ధరించి పాల్గొనాలని నిర్ణయించినారు కావున ప్రపంచ శాంతి కోసం జరిగే రన్ ఫర్ జీసస్ కార్యక్రమాలు అత్యధికలు పాల్గొనాలని కోరినారు ఈరోజు జరిగిన సమావేశంలో అనేకమంది ప్రముఖ రెవరెండ్ ఫాదర్ లు ఫాదర్ ఐజక్, ఫాదర్ విజయ్ ఫాదర్ .శ్రీకాంత్ పాస్టర్ రమేష్ తదితర పాస్టర్లు పాల్గొన్నారు



**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**మల్లేపల్లి చౌరస్తాలో అంబేద్కర్ అధ్వర్యంలో సీతారాముల వారికి ఘనంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమం లో జగపతి శేఖర్ తో డిసిసి కార్యదర్శి ముంద్రాయి శ్రీనివాస్ పాల్గొన్నారు





**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**గోషామహల్ అసెంబ్లీ నియోజక వర్గంలోని దూల్‌పేట్‌లో శ్రీరామ మందిరంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో వేడుకల్లో పాల్గోన్న ప్రభుత్వ ఫిష్షరిస్ కమీటీ ఛైర్మెన్ మెట్టు సాయికూమార్, ఎఐసీసీ ఓబీసీ కో ఆర్డినేటర్ నిర్మల్ కూమార్ యాదవ్ ,ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమీటీ నాయకులు శ్యాం సింగ్ ,సుభాష్ (లడ్డూ) ,రాంరాజ్ సింగ్ ,మహావీర్ సింగ్ ,ఆర్ ఏ వినోద్ కూమార్,శ్రీనివాస్ , తదితరులు పాల్గోన్నారు.

## సింగూరు ఎడమ కాలువ సిసి పనులు వేగవంతం మంత్రికి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 27 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా:** ఉమ్మడి మెదక్ జిల్లాలోని అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండల పరిధిలోని, అతిపెద్ద ప్రాజెక్టు అయినా బాగా రెడ్డి సింగూరు ప్రాజెక్టుకు ఉన్నటువంటి ఎడమ కాలువ ద్వారా 40, లక్షల ఎకరాలకు వరి పంటల సాగుకునీరు అందించే దిశగా, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇప్పుడు మంత్రిగా ఉన్నటువంటి దామోదర్ రాజనర్సింహ, తియించారు, అప్పటినుండి రైతులు ఎంతో సంతోషంగా, తమ గ్రామాల వద్ద చెరువులు నింపుకొని, వరి పంటలు, సాగు చేసుకుని లాభాలు అర్జించారు, గత సంవత్సరం వర్షాలు బాగా పడి, అక్కడక్కడ కాలువకు గండీలు పడి కొంతమేర కాలువ డ్యామేజ్ అయింది, ఇదే ఆదునుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వంపై,కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదని, విమర్శలు గుప్పించింది , మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో, ప్రాజెక్టు నీటిపారుదల శాఖ అధికారులు, క్రాప్ హాలిడే ప్రకటించి, కాల్వకు సీసీ వేయడానికి బుష్ కటింగ్ ప్రారంభించింది, ఇదే సమయంలో కురిసిన భారీ వర్షాలకు, ప్రాజెక్టు యొక్క కట్ట రివిట్మెంట్ దెబ్బ తినడంతో, నేషనల్ డ్యాంసేఫ్టీ అధికారులు, ప్రాజెక్టును సందర్శించి, వెంటనే రివిట్మెంట్ పనులు పూర్తి చేయాలని, సింగూరు ప్రాజెక్టు ప్రమాద అంచులో ఉందని తెలపడంతో, ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి, డ్యాంలో 16 టీఎంసీలు నీరు ఉంటే, 8,టిఎంసీలు నీరు తాగు నీటికి నిల్వ ఉంచి, మిగతా నీటిని కిందికి వదిలి వదిలివేసి, పనులు ప్రారంభించింది, కట్ట రివిట్మెంట్ పనులు మందకోడిగా సాగడంతో సింగూరూ ఎడమ కాలువ ద్వారా పంటలకు, మరో రెండు పంటల వరకు, సాగునీరు అందకపోవచ్చు అని రైతులు ఆందోళన చెందడంతో, ఇది తెలుసుకున్న మంత్రి దామోదర్ రాజనర్సింహ, ప్రాజెక్ట్ అధికారులతో చర్చించి ఈ సంవత్సరం జూన్ నాటికల్లా, కాల్వ పనులు కట్ట రివిట్మెంట్ పనులు పూర్తి చేయాలని ఆదేశించడంతో, పనులు ఊపందుకున్నాయి, కాల్వకు సీసీ పనులు వేగవంతగా జరుగుతూ ఉండడంతో, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.....

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

## రామనామ స్మరణతో మారుమ్రోగిన ఇల్లందకుంట..

### ప్రభుత్వం తరుపున పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా కలెక్టర్, సిపి,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్.

**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 27**అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో జరిగే శ్రీ రామ నవమి వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని ఆ రాముడి దయవల్ల ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలనీ కోరుకుంటున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.శుక్రవారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకల్లో పాల్గొని ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా,సిపి గౌస్ ఆలం,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తో కలిసి పాల్గొని అందజేశారు.అంతకు ముందు స్థానిక కాంగ్రెస్ నాయకులు మంత్రి పొన్నంకు ఘన స్వాగతం పలికారు.కళ్యాణం ఆద్యంతం రామనామ స్మరణతో కమనీయంగా జరిగింది.అనంతరం ఆలయ ఆవరణలో పొన్నం సత్తయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం భక్తులకు ఉచిత మజ్జిగ పంపిణీనీ కార్యక్రమాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని కళ్యాణానికి వచ్చే భక్తులు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని అందిస్తున్నామని తెలిపారు.కళ్యాణానికి వచ్చిన భక్తులకు జమ్మికుంట రైస్,కాటన్ మిల్లర్లు ప్రతి సంవత్సరం ఉచిత అన్నదానం ఏర్పాటు చేయడం పట్ల మిల్లర్లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్,ఇల్లందుకుంట ఆలయ చైర్మెన్ ఇంగిలి రామారావు,డైరెక్టర్లు,హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,జమ్మికుంట కౌన్సిలర్లు, జమ్మికుంట, కమలాపూర్,హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్, డైరెక్టర్లు,వివిధ గ్రామాల సర్పంచులు,మండల అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మృతురాలు కుటుంబానికి బి ఆర్ ఎస్,పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి ఆర్థిక సహాయం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 27(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన చెల్మెడా ఎల్లమ్మఆకస్మికంగా మరణించడం జరిగిందిఇట్టి విషయం బిఆర్ఎస్,పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బి ఆర్ ఎస్,పార్టీ మర్పల్లి మండల అధ్యక్షులు రావులపల్లి శ్రీకాంత్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అంత్యక్రియల కొరకు మృత్యురాలు కుటుంబానికి 5000/- రూపాయలుఆర్థిక సహాయం పంపడంతో గ్రామ సర్పంచ్ కర్నె రాజు మరియు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు వార్డు సభ్యుల మహేష్ ప్రసాద్ సీనియర్ నాయకులు రాచి రెడ్డి తజో ద్దిన్ కరుణాకర్ బోయినీ మల్లేశ్ దొడ్ల రాజు దొడ్ల జయరాజ్ ప్రవీణ్ మన్నే మల్లన్న శంకర్ లింగం ప్రశాంత్ తదితరులు మృత్యురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ నేడు సహకారం



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 27 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** 2023 ఎన్నికల్లో పెద్దలు మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఇచ్చిన హామీ నేడు నెరవేరుతుందని, నాగులపల్లి నుంచి, పెద్దాపూర్ వెళ్లే రహదారి, మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ, సహకారంతో నేడు గ్రామ ప్రజల సమక్షంలో, భూమి పూజ చేసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఎన్నో ఏళ్ల కల నేడు మంత్రి సాయంతో నెరవేరుతుందని, మాటలు చెప్పి మభ్య పెట్టే వ్యక్తులు కాదు, చేతులు చూపించే మహానేత, మంత్రి దామోదర్ రాజనర్సింహా అని గ్రామ ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు....

## బెల్లంపల్లి పట్టణాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత

## బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 27 :** బెల్లంపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ కృషి చేస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి పేర్కొన్నారు.శుక్రవారం రోజు జాతికుంట చెరువు సుందరీకరణ పనులకు 1 కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట స్వామి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ప్రకటించారు.జాతికుంట చెరువు సుందరీకరణ పనులు పూర్తయిన తర్వాత మరింత సుందరంగా మారడం తోపాటు ప్రజలకు విశ్రాంతి కోసం పర్యాటక ప్రాంతంగా మారుతుఃదని పేర్కొన్నారు.చెరువు పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని,బెల్లంపల్లి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, మున్సిపల్ చైర్మన్ దావ స్వాతి రమేష్ బాబు,25 వ వార్డ్ కౌన్సిలర్ కంకటి ప్రణీత,9 వ వార్డ్ కౌన్సిలర్ కాంపెల్లి రాజం,మున్సిపల్ అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## ఇప్పపువ్వు సేకరణలో అడవి బిడ్డలు

## గిరిజనుల మొదటి అడవి పంట ఇప్పప్పు





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 27** ఏటూరు నాగారం వేసవికాలం వచ్చిందంటే అడవులలో దొరికే ఇప్ప పువ్వు కోసం తెల్లవారుజామున లేచి కుటుంబ సమేతంగా బుట్ట నీటి డబ్బాలు చేత పట్టుకుని ఆదాయం కోసం పరుగు తీస్తూ ఉంటారు గిరిజనులకు మొదటి పంటగా ఇప్పపువ్వు రెండవ పంటగా తుని కాకు అడివిలో దొరికే పండ్ల తేనె ముష్టి గింజలతో పాటు తునికాకు ఇప్పపువ్వు స్వీకరించి గిరిజన సహకార సంస్థలు. అయినా రేషన్ షాపులలో విక్రయించి సొమ్ము చేసుకుంటారు అలాగే ఆదివాసులు ఇప్ప పువ్వు తోనే ఇప్ప సారా ఇప్ప లడ్డూలు తయారు చేసుకుని సేవిస్తూ ఉంటారు ఈ సార ఆదివాసి బిడ్డలకు పవిత్రమైనదిగా వారి కుటుంబాలలో పెండ్లిలకు పండుగలకు ఎక్కువ మొత్తంలో ఇప్ప సార వినియోగిస్తారు ఇప్ప సారా చాలా ప్రాచుర్యం పొందినదిగా చెప్పవచ్చు ఈ సారాను అడవి బిడ్డలే గాక గిరిజనేతరులు కూడా దీనిని సేవిస్తూ ఉంటారు అలాగే ఇప్పలడ్డూలు చాలా ప్రాచుర్యం పొందినదిగా పిల్లలకు పెద్దలకు బలాన్ని ఇచ్చే లడ్డూలు తయారు చేసుకుంటారు ఇప్పపువ్వు తిన్న ఆరోగ్యానికి మంచి ఫలితాన్ని పూర్వికులు తెలియజేస్తారు

## జిల్లా వయోజన విద్యా శాఖ నిల్ప్-ఉల్లస్ కార్యక్రమం



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 27 :** జిల్లా వయోజన విద్యా శాఖ నిల్ప్-ఉల్లాస్ కార్యక్రమం భాగంగా గత సంవత్సరం అక్టోబర్ నుండి అక్షర కేంద్రాలలో చదువు నేర్చుకుంటున్న అభ్యాసకుల కు 29.03.2026 రోజున నిల్సన్ ఫ్లాంట్ పరీక్షను అన్ని గ్రామ పంచాయతీల్లో నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి ఏ పురుషోత్తం తెలియజేశారు.కావున నిల్ప్-ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా చదువు నేర్చుకుంటున్న అభ్యాసకులు ఈ పరీక్షకు హాజరు కావాల్సిందిగా తెలియజేశారు.ఈ పరీక్షకు హాజరు కాబోయే అభ్యాసకులు తమ గ్రామాలలోని ఎస్ ఇ ఆర్ పీ సిబ్బందిని సంప్రదించి పరీక్షకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.ఈ పరీక్షకు అభ్యసకులు హాజరయ్యేలా ఎస్ ఇ ఆర్ పీ సిబ్బంది కృషి చేయాలని, అధికారులంతా సమన్వయంతో పనిచేసి నిల్సన్-ఫ్లాంట్ పరీక్షను విజయవంతం చేయాలని కోరారు.



## జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరతలేదు.

## ప్రజల అవసరాలకు అనుగుణంగా నిలువలు ఉన్నాయి.

## కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, మార్చి – 27( ప్రజాబలం ప్రతినిధి)**జిల్లాలో గ్యాస్ సిలిండర్లకు కొరత లేదని కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో సిలిండర్ల నిల్వలు ఉన్నాయని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలు పడవద్దని, వదంతులు నమ్మవద్దని సూచించారు. గృహ వినియోగదారులు తొందరపడి గ్యాస్ బుక్ చేసుకోవద్దని తెలిపారు.తమ అవసరాలకు అనుగుణంగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు. గ్యాస్ సిలిండర్ పక్కదారి పట్టినా.. బ్లాక్ దందా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎల్పీజీ గ్యాస్ సరఫరా విషయమై జిల్లాలో కంట్రోల్ రూమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్‌కు సంబంధించిన సమస్యలు ఎదురైతే వినియోగదారులు 80084 29738 ఫోన్ నంబర్‌కు సంప్రదించి తమ ఫిర్యాదులను తెలియ జేయవచ్చని పేర్కొన్నారు.ఎల్పీజీ గ్యాస్ సరఫరా, పంపిణీకి సంబంధించిన సమస్యలను పర్యవేక్షించడంతోపాటు వినియోగదారుల ఫిర్యాదులను స్వీకరించి, పరిష్కరించే చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.కంట్రోల్ రూమ్‌లో నమోదు అయ్యే ఫిర్యాదులను సంబంధిత అధికారులు, ఎల్పీజీ గ్యాస్ ఏజెన్సీలకు తెలియజేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు.

## కడప టీడీపీలో మొదలైన ఆధిపత్య పోరు

## దాడులకు దారితీస్తున్న డివిజన్ ఇంచార్జి వ్యవహారం

కడప తెలుగు దేశం పార్టీలో ఆధిపత్య పోరు శృతి మించుతోంది. తాజాగా పరస్పర దాడులకు దారితీసింది. 4వ డివిజన్ పరిధిలో పాత టీడీపీ నేతలకి, వైసీపీ నుంచి వచ్చిన వలస నేతల వర్గాల మధ్య ఘర్షణ చెలరేగింది. కర్రలతో దాడులు జరిగాయి. ఘటనలో టీడీపీ డివిజన్ ఇంచార్జి ఆవుల వెంకటేష్కు తీవ్ర గాయాలు అయ్యాయి. మూకుమ్మడిగా 20 మందిగా దాడి చేసినట్లు వెంకటేష్ అరోపణ. ఇటీవల వైసీపీని వీడి టీడీపీలో ఒర్సు బాలకొండయ్య చెరాడు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి సమక్షంలో బాలకొండయ్య పార్టీ కండువా కప్పుకున్నాడు. అప్పటి నుంచి పాత నేతల మధ్య ఆధిపత్య పోరు ముదిరింది. మాట్లాడాలని పిలిచి 20 మంది తనపై కర్రలతో దాడి చేశారని వెంకటేష్ ఆరోపించాడు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com